తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
9 ఏప్రిల్ 2024
సంపుటి : 01
సంచిక : 312
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

కౌడగాని రాజేష్ ఖన్నా
పి.ఎ.సి.ఎస్ చైర్మన్ - వర్ధన్నపేట
క్రోధి నామ
ఉగాది
శుభాకాంక్షలు

ఉగాది
మరియు
శ్రీరామనవమి
శుభాకాంక్షలు
బండి సుధాకర్ గౌడ్
అధికార ప్రతినిధి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి

వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు
ఉగాది
శుభాకాంక్షలు
Happy Ugadi
గౌ॥శ్రీ॥ కె.ఆర్ నాగరాజు గారు
శాసన సభ్యులు, వర్ధన్నపేట
అబ్బిడి రాజిరెడ్డి
బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు
దమ్మన్నపేట గ్రామం, వర్ధన్నపేట మండలం, వరంగల్ జిల్లా.

వర్ధన్నపేట మండల మరియు ఇల్లంద గ్రామ ప్రజలందరికి,కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు
ఎద్దు సత్యనారయణ
మండల పార్టీ అధ్యక్షులు వర్ధన్నపేట
అబ్బిడి రాజిరెడ్డి
బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు
పోశాల వెంకన్న గౌడ్
జిల్లా సీనియర్ నాయకులు
ఉగాది మరియు
శ్రీరామనవమి
శుభాకాంక్షలు
గౌ॥శ్రీ కె.ఆర్ నాగరాజు గారు
వర్ధన్నపేట నియోజకవర్గ శాసన సభ్యులు
తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్
గ్రామ పార్టీ అధ్యక్షులు - ఇల్లంద

వర్దన్న పేట నియోజకవర్గ ప్రజలకు
ఉగాది
శుభాకాంక్షలు
పోశాల వెంకన్నగౌడ్
జిల్లా నాయకులు
ఎద్దు సత్యనారాయణ
మండలపార్టీ అధ్యక్షులు

తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రప్రజలందరికి ఉగాది శుభాకాంక్షలు...

తరంగాలు దినపత్రిక పాఠకులకు,ప్రకటన కర్తలకు,
పాత్రికేయులకు,ప్రజా ప్రతినిధులకు,అధికారులకు,
బంధుమిత్రులకు,శ్రేయోభిలాషులకు......

క్రోధి నామ సంవత్సర

ఉగాది

శుభాకాంక్షలు

శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

తరంగాలు జాతీయ దిన పత్రిక

తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
హైదరాబాద్
మంగళవారం
9 ఏప్రిల్ 2024
సంపుటి : 01
సంచిక : 312
పేజీలు : 8
వెల రూ.5.00
Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

పేదల హక్కులను కాంగ్రెస్ హరించింది

-గత పదేళ్లలో దేశం దూసుకుపోతుంది

-చత్తీస్‌గడ్ పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ

తరంగాలు-చత్తీస్‌గడ్,

మావోయిస్టుల కంచుకోట బస్తరలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ప్రధాని నరేంద్ర మోదీ. చత్తీస్‌గడ్‌లో గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొమ్మును లూటీ చేసిందని ఆరోపించారు మోదీ. తాను అవినీతిపై యుద్ధం ప్రకటిస్తే విపక్షాలు మోదీ గ్యారంటీలపై విషం చిమ్ముతున్నాయని మండిపడ్డారు.

-మిగతా 2 లో

యువతకోసం కొత్త చట్టం తీసుకోస్తాం

-నిరుద్యోగ యువతకు రాహుల్ గాంధీ హామీ

తరంగాలు-సియో,

: ఎన్నికల ప్రచారంలో భాగంగా.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మధ్యప్రదేశ్‌లోని సియోని జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా.. ఆయన మాట్లాడుతూ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే.. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం.. ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన తరగతుల మహిళల ఖాతాల్లోకి ఏటా లక్ష రూపాయలను జమ చేస్తుందని రాహుల్ గాంధీ తెలిపారు. ఇదిలా ఉంటే.. లోక్ సభ ఎన్నికల్లో మండల స్థానం నుంచి సిట్టింగ్ ఎంపీ, కేంద్ర మంత్రి ఫగ్గన్‌సింగ్ కులస్తేపై కాంగ్రెస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఓంకార్‌సింగ్ మార్కమ్‌ను బరిలోకి దింపింది. ఈ క్రమంలో.. సియోని జిల్లాలోని ధనోరాలో రాహుల్ గాంధీ ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతకు గ్యారెంటీ అప్రెంటీస్‌షిప్‌ను అందిస్తామని హామీ ఇచ్చారు. తమ మేనిఫెస్టోలో మూడు నాలుగు విప్లవాత్మకమైన చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ కేటగిరీలు, వెనుకబడిన తరగతులు, పేద కుటుంబాలకు చెందిన మహిళల బ్యాంకు ఖాతాలకు లక్ష రూపాయలను బదిలీ చేయడం వంటివి. ఈ విధంగా తాము ప్రతి నెలా మీ ఖాతాలకు వేల

-మిగతా 2 లో

కొడంగల్ ను ఎవరూ చేయని అభివృద్ధి చేశా

కొడంగల్‌పై కుట్రలు జరుగుతున్నాయి

- 4 వేల కోట్ల రూపాయలతో ప్రాజెక్టును తీసుకొచ్చా
- కొడంగల్ ను అభివృద్ధి చేయనీయొద్దని డీకే అరుణ కుట్ర
- అసలు కాంగ్రెస్ పార్టీని ఎందుకు ఓడించాలి?
- ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకా?
- రూ.500 లకే గ్యాస్ సిలిండర్ ఇచ్చినందుకా?
- 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నందుకా?
- ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నందుకా?
- సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

తరంగాలు-హైదరాబాద్,

కొడంగల్‌లో తనని కింద పడేయాలని కొన్ని శక్తులు కుట్రలు పన్నుతున్నాయని.. 75 ఏళ్లలో కొడంగల్‌కు ఎవరూ చేయని అభివృద్ధి చేశానన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కొడంగల్ పర్యటనలో ఉన్న ఆయన సోమవారం సాయంత్రం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కొడంగల్‌కు తాను మెడికల్ కాలేజ్, ఇంజనీరింగ్ కాలేజ్, వెటర్నరీ కాలేజ్ తీసుకొచ్చానని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కరువు ప్రాంతంగా ఉన్న కొడంగల్ ప్రాంతాన్ని 4 వేల కోట్ల రూపాయలతో నారాయణపేట్- కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టును తీసుకొచ్చానని తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హెూదా తీసుకొచ్చారా అని బీజేపీ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణను సీఎం ప్రశ్నించారు.

-మిగతా 2 లో

కవితకు బెయిల్ నిరాకరణ

మధ్యంతర బెయిల్ తిరస్కరించిన కోర్టు

తరంగాలు-న్యూఢిల్లీ,

ఢిల్లీ లిక్కర్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో షాక్ తగిలింది. తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను రౌస్ అవెన్యూ తిరస్కరించింది. బెయిల్ ఇచ్చేందుకు నిరాకరిస్తూ పిటిషన్ ను కొట్టేసింది. చిన్న కుమారుడికి పరీక్షలు ఉన్నందున ఈ నెల 16 వరకూ

-మిగతా 2 లో

ఎమ్మెల్సీ నవీన్ రావు ఇంటినుంచే ఆపరేషన్

రేవంత్ ఇంటి సమీపంలోనే డెన్

ఫోన్ ట్యాపింగ్ లో సంచలన విషయాలు

తరంగాలు-హైదరాబాద్,

రాష్ట్రంలోనే సంచలనం కలిగించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. విచారణలో లోతుగా వెళ్లే కొద్దీ సంచలన విషయాలు బయటకొస్తున్నాయి. జూబ్లీహిల్స్ లోని సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి సమీపంలోని ఓ గెస్ట్ హౌస్ లో సోమవారం ఉదయం పోలీసులు సోదాలు నిర్వహించారు. ఇది ఓ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ నవీన్ రావుదిగా తెలుస్తోంది. ప్రతిపక్ష నేతల ఫోన్ ట్యాపింగ్ కోసం ఈ గెస్ట్ హౌస్ నే ప్రణీత్ రావు బృందం డెన్ గా మార్చుకుని ఉంటుందని దర్యాప్తు బృందం భావిస్తోంది. సీఎం రేవంత్ ఇంటికి కూతవేటు దూరంలో ఉండడంతోనే తమ పని అక్కడి నుంచే సులువు అవుతుందని ఆ

-మిగతా 2 లో

కాళేశ్వరం పేరుతో దోచుకున్నారు

- రైతులను రెచ్చగొట్టే పనిలో బిఆర్ఎస్
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

తరంగాలు-ఖమ్మం,

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ మే ధ్యేయంగా పనిచేస్తుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ విషయంలో బిఆర్ఎస్ దొంగ ఏడ్పులు ఏడ్వాల్సిన అవసరం లేదన్నారు. కరువుకు తామే కారణమంటూ చెప్పడం సిగ్గుచేటన్నారు.

-మిగతా 2 లో

ఎంతమందిని జైల్లో పెడతారు?

యూట్యూబ్‌లో విమర్శలు చేసే ప్రతీ వ్యక్తినీ అరెస్టు చేస్తారా?

స్టాలిన్ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు మండిపాటు

తరంగాలు-న్యూఢిల్లీ, : సార్వత్రిక ఎన్నికల వేళ సోషల్ మీడియాలో రకరకాలైన విశ్లేషణలు వస్తుంటాయి. ఒక్కొక్కరు ఒక్కో పార్టీకి అనుకూలంగా

-మిగతా 2 లో

ఈ ప్రభుత్వం ఎన్నాళ్ళుంటుందో తెలియదు..

వచ్చేది మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే: హరీష్ రావు

హైదరాబాద్,-తరంగాలు :

కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని రోజులు ఉం టుందో తెలియదన్నారు. సోమవారం సిద్దిపేటలో జరిగిన మెదక్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఐదు సంవత్సరాలకు మించి అధికారంలో ఉన్న రాష్ట్రాలు చాలా తక్కువ అని గుర్తు చేశారు. కొన్ని రాష్ట్రాల్లో సెల్ఫ్ గోల్స్‌తో ఐదు సంవత్సరాల కంటే ముందే అధికారం కోల్పోయిందని

-మిగతా 2 లో

ఎడిటర్ : రద్దం నాగరాజా
జాతీయ దిన పత్రిక
తరంగాలు
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

యువతకోసం కొత్త చట్టం తీసుకొస్తాం..!

(మొదటి తరువాయి)

రూపాయలు పంపుతామని పేర్కొన్నారు. అంతేకాకుండా.. ఆశా, అంగన్‌వాడీ వర్కర్లకు చెల్లించే మొత్తాన్ని రెట్టింపు చేస్తామని మేనిఫెస్టోలో ఉంచామని రాహుల్ గాంధీ చెప్పారు.నిరుద్యోగ యువతకు రాహుల్ గాంధీ హామీల వర్షం కురిపించారు. దేశంలోని ప్రతి నిరుద్యోగ యువకుడు ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగంలో ఒక సంవత్సరం అప్రెంటిస్‌షిప్ పొందేలా తాము కొత్త చట్టాన్ని కూడా తీసుకువస్తామని తెలిపారు. ఆ సమయంలో వారికి జీతభత్యం అందిస్తామన్నారు. శిక్షణ పూర్తయ్యాక మంచి పనితీరు కనబరిస్తే అదే చోట ఉద్యోగం కల్పిస్తామని తెలిపారు. మరోవైపు.. కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత ఉద్యోగాల్లో కాంట్రాక్టు వ్యవస్థకు స్వస్తి పలికి, ప్రభుత్వ రంగంలోని 30 లక్షల ఖాళీలను భర్తీ చేస్తామని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అంతేకాకుండా.. రైతులు తమ పంటలకు సరిపడా ఎంఎస్‌పి వచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం చేస్తుందని, దీని కోసం వారు చాలా కాలంగా ఉద్యమిస్తున్నారని గుర్తు చేశారు. మరోవైపు.. ఆదివాసీలను తమ భూమి నుంచి నిర్మూలించి.. నీరు, అడవి, భూమిపై వారి మొదటి హక్కులను లాగేసుకోవడమే లక్ష్యంగా బీజేపీ ఉద్దేశపూర్వకంగా వారిని 'ఆదివాసీలు' అని కాకుండా 'అటవీవాసులు' అని పిలుస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు.

పేదల హక్కులను కాంగ్రెస్ హరించింది

(మొదటి తరువాయి)

ఎన్ని అవాంతరాలు ఎదురైనా అవినీతిని అంతం చేస్తానని అన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో జరిగిన విజయ్ సంకల్ప్ శంఖనాద్ మహారాలీలో ప్రసంగించిన ప్రధాని మోదీ కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. పేదల గురించి కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ నేతలు పేదల హక్కులను లాక్కున్నారని ఆరోపించారు. పేదలకు హక్కులు కల్పించి సగౌర్వంగా జీవించేలా చేశామన్నారు. ప్రస్తుతం దేశం మొత్తం మరోసారి మోదీ సర్కార్ అంటున్నారు. దేశంలోని ప్రతి పేదవాడికి నేను అండగా ఉంటానని ప్రధాని మోదీ భరోసా ఇచ్చారు.. బీజేపీ ప్రభుత్వం పేదల కోసం ఒక్కొక్కటిగా పథకాలు తీసుకువచ్చి వారి హక్కులను కల్పించిందని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ప్రభుత్వం చేస్తున్న ఈ కృషి ఫలితంగానే దేశంలో 25 కోట్ల మందికి పైగా ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారన్నారు. పేదవారి ప్రతి ఆందోళనను తొలగించే వరకు విశ్రమించనని నిర్ణయించుకున్నానని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రారంభించామన్నారు. ఆయుష్మాన్ పథకం పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని గుర్తు చేశారు. దశాబ్దాల తర్వాత దేశం సుస్థిరమైన, బలమైన బీజేపీ ప్రభుత్వాన్ని చూసిందని ప్రధాని మోదీ అన్నారు. పేదల సంక్షేమమే మా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. స్వాతంత్ర్యానంతరం పేదల అవసరాలను కాంగ్రెస్ ప్రభుత్వాలు దశాబ్దాలుగా పట్టించుకోలేదు. కాంగ్రెస్ ఎప్పుడూ పేదల గురించి పట్టించుకోలేదు, వారి సమస్యలను అర్థం చేసుకోలేదు. కాంగ్రెస్ కుటుంబంలోని ధనవంతులకు ద్రవ్యోల్బణం అంటే అర్థం కాలేదన్నార ప్రధాని మోదీ. పేదలకు ఉచితంగా రేషన్, వ్యాక్సిన్ ఇచ్చామని ప్రధాని మోదీ అన్నారు. కరోనా కాలాన్ని ప్రస్తావిస్తూ, ప్రధాని మాట్లాడుతూ, కరోనా సమయంలో ప్రజలు భారతదేశం ఎలా మనుగడ సాగిస్తుందని చెప్పేవారు? కాంగ్రెస్ హయాంలో దేశంలో వ్యాక్సిన్ రావడానికి దశాబ్దాలు పట్టేది. భారత దేశంలోని ప్రతి పేదవాడికి అండగా ఉంటానని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. పేదలకు ఉచితంగా వ్యాక్సిన్, ఉచితంగా రేషన్ ఇచ్చామని గుర్తు చేశారు.2014కి ముందు లక్షల కోట్ల రూపాయల కుంభకోణాలు జరిగాయని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఢిల్లీ నుంచి ఒక్క రూపాయి వస్తే, అదీ గ్రామాలకు 15 పైసలు మాత్రమే వచ్చేవి. మిగిలిన 85 పైసలను కాంగ్రెస్ వారే కొల్లగొట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ దోచుకునే ఈ వ్యవస్థను ఆపానని స్పష్టం చేశారు మోదీ. అవినీతిపరుల నల్లధనాన్ని అడ్డుకున్నానని, . బీజేపీ ప్రభుత్వం తన పదేళ్లలో రూ.34 లక్షల కోట్లను నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు పంపించినట్లు ప్రధాని మోదీ తెలిపారు.

కాళేశ్వరం పేరుతో దోచుకున్నారు

(మొదటి తరువాయి)

సోమవారం వైరా నియోజకవర్గ కేంద్రంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బతిన్నదని.. ఆ పరిస్థితుల్లో నీటిని మొత్తం వేస్ట్‌గా దిగువ ప్రాంతాలకు వదిలారన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం.. కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే నీటి కొరత ఏర్పడిందని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. రైతులను రెచ్చగొట్టేందుకు సానుభూతి పొందేందుకు కేసీఆర్ నటిస్తున్నారని.. రైతాంగం అర్థం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో నీటి కొరత లేకుండా చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.సాగర్ జలాలతో ఈ ప్రాంత చెరువులు, కుంటలను నింపి త్రాగునీటి ఇబ్బందులను తొలగిస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పది సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రం తీవ్రంగా దెబ్బ తిన్నదన్నారు. బీఆర్ఎస్ నాయకులు లక్షల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. నీటి సమస్యపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారని.. ఇది ఎప్పటికీ జరగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పేదల పక్షపాతి అని.. వారి సంక్షేమం కోసం ఎన్ని విధాలైనా కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడుతుందని వెల్లడించారు. వేసవికాలంలో వర్షాలు పడటం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుపిస్తున్నారన్నారు. వర్షాలు అనేవి ఎన్నికల కంటే ముందే వచ్చాయని.. వచ్చిన నీటిని ఆ ప్రభుత్వమే నదులు పాలు చేసిందని మంత్రి పొంగులేటి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

ఈ ప్రభుత్వం ఎన్నాళ్‌ఉలంటుందో తెలియదు

(మొదటి తరువాయి)

చెప్పారు. తెలంగాణ మళ్లీ అధికారంలోకి వచ్చేది మేమేనని స్పష్టం చేశారు. హరీశ్ రావు వ్యాఖ్యలు రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారాయి. ఓ వైపు కాంగ్రెస్‌లోని సీనియర్ నేతలు, కొంత మంది మంత్రులు సీఎం రేవంత్ రెడ్డిపైతీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నట్లు తెలిసింది. ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డిని నమ్మడం లేదని ఆ పార్టీ నేతలే చెబుతున్నారు. అందుకు ప్రధాని మోదీని కలిసినప్పుడు సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉండటమే ఇందుకు నిదర్శనమని ఉదహరిస్తున్నారు. అనిశ్చితికి మారు పేరైనా కాంగ్రెస్

పార్టీ ఎప్పుడు అధికారంలో ఉంటుందో.. ప్రభుత్వం ఎప్పుడు పడిపోతుందో తెలియక దినదిన గడం నూరేళ్ల ఆయుష్షు లాగా పాలన సాగిస్తున్నది. ఇలాంటి తరుణంలో హరీశ్ రావు వ్యాఖ్యలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి

కొడంగల్ ను

ఎవరూ చేయని అభివృద్ధి చేశా

(మొదటి తరువాయి)

కొడంగల్ ను అభివృద్ధి చేయనీయొద్దని డీకే అరుణ కుట్ర చేస్తున్నారన్నారు."అసలు కాంగ్రెస్ పార్టీని ఎందుకు ఓడించాలి. ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకా? రూ.500 లకే గ్యాస్ సిలిండర్ ఇచ్చినందుకా? 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నందుకా? ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నందుకా?" అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.పదేండ్లల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం కొడంగల్ లో ఏ ఒక్కరికైనా డబుల్ బెడ్రూం ఇచ్చిందా అని సీఎం ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని స్పష్టం చేశారు.ఓట్ల కోసం మతాల మధ్య గొడవలు పెట్టాలని కొందరు ప్రయత్నిస్తున్నారని.. పదేండ్లు ప్రధానిగా ఉన్న మోదీ ఈ ప్రాంతానికి ఏం చేశారని ప్రశ్నించారు. పదేండ్లు ప్రధానిగా ఉన్న మోదీ మళ్లీ ఓటేస్తే చంద్రమండలానికి రాజవుతారా అని మండిపడ్డారు."మనల్ని దెబ్బ తీయడానికి పన్నాగాలు పన్నుతున్నారు. ఇది రేవంత్ రెడ్డిని దెబ్బతీయడం కాదు.. కొడంగల్ అభివృద్ధిని దెబ్బతీయడం. నేను ఎక్కడున్నా నా గుండె చప్పుడు కొడంగల్ మాత్రమే. కొడంగల్‌ను దేశంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం. నాతో కొట్లాడే హక్కు మీకుంది. పట్టు పట్టి పని చేయించుకునే అధికారం మీకుంది. రాష్ట్రానికే నాయకత్వం వహించే అవకాశం మనకు సోనియమ్మ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో కొడంగల్ నుంచి 50వేల మెజారిటీ అందించాలి. కొడంగల్ పై జరిగే కుట్రలు, కుతంత్రాలను తిప్పికొట్టాలి." అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్‌ను 14 సీట్లలో గెలిపించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అందుకు తగ్గట్టుగానే వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా నేతలతో సమావేశాలు నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా క్షేత్రస్థాయిలో పార్టీ నేతలకు, శ్రేణులకు కీలక సూచనలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే మహబూబ్‌నగర్ పార్లమెంట్ సీటుపై ప్రత్యేక ఫోకస్ పెట్టారు. తన సొంత నియోజకవర్గం కొడంగల్ మహబూబ్‌నగర్ పరిధిలోనే ఉండటంతో.. కొడంగల్‌లో కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ తీసుకురావడంపై దృష్టి సారించారు. సోమవారం (ఏప్రిల్ 8) మండలాలవారీగా కాంగ్రెస్ నేతలతో సమీక్ష నిర్వహిస్తున్నారు. నేతలకు, కార్యకర్తలకు ఎన్నికల్లో అనుచరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. కాంగ్రెస్ తరపున మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి ఎంపీగా పోటీ చేస్తున్నారు. ఇక బీజేపీ తరపున మాజీమంత్రి డీకే అరుణ బరిలో ఉన్నారు. కచ్చితంగా ఈసారి ఎంపీగా గెలవాలని భావిస్తున్న డీకే అరుణ.. ఇందుకోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇక బీఆర్ఎస్ తరపున సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాసరెడ్డి మరోసారి ఆ పార్టీ తరపున పోటీ చేస్తున్నారు. మూడు పార్టీలకు మహబూబ్‌నగర్‌లో పట్టు ఉండటంతో.. ఇక్కడ త్రిముఖ పోటీ ఉండొచ్చనే ప్రచారం సాగుతోంది. .

కవితకు బెయిల్ నిరాకరణ

(మొదటి తరువాయి)

మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఏప్రిల్ 4న తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా, బెయిల్ పిటిషన్ కొట్టేస్తున్నట్లు తీర్పు ఇచ్చింది. సీబీఐ స్పెషల్ కోర్ట్ జడ్జి కావేరి భవేజా కవితకు బెయిల్ నిరాకరిస్తూ తీర్పును వెలువరించారు. ఏప్రిల్ 4న కవిత బెయిల్ పిటిషన్‌పై రౌస్ అవెన్యూ కోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. పీఎంఎల్ఏ సెక్షన్ 45 ప్రకారం.. మహిళగా, ఎమ్మెల్సీగా ఉన్నందున.. ముఖ్యంగా తన చిన్న కుమారుడుకి 11వ తరగతి పరీక్షలు ఉన్నందున ఏప్రిల్ 16 వరకూ మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత కోరారు. ఈ మధ్యంతర బెయిల్‌ను ఈడీ వ్యతిరేకించింది. అయితే కవిత చిన్నకొడుకు ఒంటరిగా ఏం లేడు. 22 ఏళ్ల సోదరుడు, ఇతర కుటుంబ సభ్యులు తోడుగా ఉన్నాడు. కవితను ఆమె ముగ్గురు సిస్టర్స్ ములాఖత్ అయ్యారు. అబ్బాయి చూసుకోవాడానికి కుటుంబ సభ్యులు ఉన్నారు. పరీక్షలు ఉన్నాయని మధ్యంతర బెయిల్ అడుగుతున్నారు, కానీ పరీక్షల్లో కొన్ని ఇప్పటికే అయిపోయాయి. కవిత కుమారుడికి ఎగ్జామ్ యాం÷-జగైటీ ఉందని చెప్పడానికి ఎటువంటి ఆధారాలు ఇవ్వలేదు అని ఈడీ తరపు న్యాయవాది తెలిపారు. కవితకు వ్యతిరేకంగా ఆధారాలు ఉన్నాయి. లిక్కర్ కేసు ఎ÷-లాన్ చేసింది కవిత. కవిత మొబైల్ ఫోన్లను మార్చారు. ఆధారాలు ధ్వంసం చేశారు. ఫోన్లలో సమాచారాన్ని డిలీట్ చేశారు. 9 ఫోన్లలో డేటా డిలీట్ చేశారు. మొత్తం 10 ఫోన్లను ఫోరెన్సిక్ లాబ్‌కు పంపాం. 9 ఫోన్లను ఫార్మాట్ చేశారు. లిక్కర్ కేసులో కవిత పాత్రపై దర్యాప్తు కొనసాగు తుంది. కవిత బ్యాంకు ఖాతాలు, ఐటీఆర్ వివరాలు,కుటుంబ వ్యాపార వివరాలు ఇవ్వలేదు. ఫోరెన్సిక్ లాబ్ డేటా ప్రకారం 4 ఫోన్లు ఫార్మాట్ చేయబడ్డాయి. ఈ కేసులో వందల కొద్దీ డిజిటల్ పరికరాల్లో డేటా డిలీట్ చేయబడింది. కేసు దర్యాప్తు కీలక దశలో ఉంది.. ఈ సమయంలో కవితకు బెయిల్ ఇవ్వడం కేసు దర్యాప్తుకు ఆటంకం కలుగుతుంది. లిక్కర్ వ్యాపారంలో కవిత వాటా 33 శాతం. మాగుంట రాఘవరెడ్డి వాటా 33 శాతం. దినేష్ అరోరా అప్రూవర్ మారాకా అన్ని విషయాలు చెప్పాడు. వంద కోట్ల రూపాయలు కవిత ఆలోచన మేరకే ఆమ్ ఆద్మీ పార్టీకి ముడుపుల రూపంలో ఇచ్చారు. బుచ్చిబాబు ఫోన్ నుంచి డేటా రికవరీ చేశాము. ఆ డేటా ఆధారంగా కవితను విచారించాము. అరుణ్ పిళ్లైతో కవితను విచారించాము. అప్రూవల్‌గా మారిన వ్యక్తిని తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పవద్దంటూ కవిత బెదిరించారు' అని న్యాయవాది జోయబ్ హోస్సేన్ వెల్లడించారు. కవితకు వ్యతిరేకంగా సేకరించిన ఆధారాలను జడ్జికి సమర్పించారు. అలాగే కవితకు బెయిల్ ఇవ్వాలన్న వాదనను తిరస్కరించాలని కోర్టును ఈడీ తరపు న్యాయవాది జోయబ్ హోస్సేన్ కోరారు. ఈడీ వాదనతో ఏకీభవించిన ధర్మాసనం కవితకు బెయిల్‌ను నిరాకరించింది.

ఎమ్మెల్సీ నవీన్ రావు

ఇంటినుంచే ఆపరేషన్

(మొదటి తరువాయి)

టీం భావించినట్లు చెబుతున్నారు. ఈ గెస్ట్ హౌస్ నుంచే అడిషనల్ ఎస్పీ భుజంగరావు ట్యాపింగ్ ఆపరేషన్ నిర్వహించినట్లు సమాచారం. నిందితులు విచారణలో వెల్లడించిన సమాచారం మేరకే పోలీసులు ఇప్పుడు గెస్ట్ హౌస్ లో సోదాలు నిర్వహించారు. ఫోన్ ట్యాపింగ్ ఆపరేషన్ కు పొలిటికల్ ఇంటెలిజెన్స్ ఆఫీస్ కంటే నవీన్ రావు గెస్ట్ హౌస్ మేలని.. ఇక్కడే మీటింగ్ పెట్టి తతంగం అంతా నడిపినట్లు దర్యాప్తులో నిందితులు వెల్లడించినట్లు తెలుస్తోంది. ఈ కేసుకు సంబంధించి త్వరలో నవీన్ రావును దర్యాప్తు బృందం పిలిచి విచారించనున్నట్లు సమాచారం. అటు, ఈ వ్యవహారం నల్గొండ జిల్లాలో తీవ్ర కలకలం సృష్టిస్తోంది. జిల్లాకు చెందిన ఇద్దరు కానిస్టేబుళ్లను సైతం ఈ కేసులో అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా డబ్బు పంపిణీతో పాటు వ్యాపారుల ఫోన్లు ట్యాప్ చేశారనే ఆరోపణలున్నాయి. దీనిపైనా దర్యాప్తు బృందం విచారిస్తోంది. అయితే, ఫోన్ ట్యాపింగ్ కు వినియోగించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని హైదరాబాద్ నుంచే సమకూర్చుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. మాదాపూర్ లోని ఓ ఇన్నోవేషన్ ల్యాబ్ ఇందుకు సంబంధించి టెక్నలాజికల్ టూల్ ను అందించే కన్‌స్టలెన్సీగా వ్యవహరించినట్లు తేలింది. టెలీ కమ్యూనికేషన్ రంగంలో అపార అనుభవం ఉన్న ఆ కంపెనీ ద్వారానే సాఫ్ట్ వేర్ ను సమకూర్చుకున్న ప్రణీత్ బృందం.. దీన్ని అక్రమ వ్యవహారాలకు వినియోగించినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఎస్ఐబీలోనే రెండు ప్రత్యేక గదులు ట్యాపింగ్ వ్యవహారానికి కేంద్రంగా ఉన్నాయని.. బయటి ప్రాంతాల్లో సర్వర్లు పెట్టి నిఘా ఉంచలేదని ఇప్పటివరకూ జరిగిన దర్యాప్తులో తేలింది. అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ పూర్తి కాగానే ఫోన్ ట్యాపింగ్ నిలిపేసినట్లు దర్యాప్తులో తేలింది. ఎస్ఐబీలో 17 కంప్యూటర్లలోని 42 హార్డ్ డిస్క్ లను తీసేసి.. వాటి స్థానంలో కొత్త వాటిని అమర్చారని తెలుస్తోంది. ఈ కారణంగా మావోయిస్టులకు సంబంధించిన సమాచారం కూడా లేకుండా పోయిందని సమాచారం. పోలీస్ విచారణలో ప్రణీత్ రావు ఇచ్చిన సమాచారం ఆధారంగానే మూసీ నదిలో నాలుగో బ్రిడ్జి కింద హార్డ్ డిస్క్ శకలాలను స్వాధీనం చేసుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని సీరియస్ గా తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక బృందం ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో మొదట మాజీ పోలీస్ అధికారి ప్రణీత్ రావు ను అరెస్ట్ చేసింది. విచారణలో ఆయన ఇచ్చిన సమాచారం ఆధారంగా అడిషనల్ ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నను అరెస్ట్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతల ఫోన్లతో పాటు ప్రముఖుల ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలున్నాయి.

ఎంతమందిని జైల్లో పెడతారు?

(మొదటి తరువాయి)

మాట్లాడుతుంటారు. అయితే కొన్ని విశ్లేషణలు ఆయా పార్టీలకు నచ్చవు. దీంతో రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటుంటాయి. తమిళనాడు రాష్ట్రంలో చోటుచేసుకున్న ఘటనపై తాజాగా దేశ సర్వోన్నత న్యాయస్థానం అగ్రహం వ్యక్తం చేసింది. యూట్యూబ్‌లో విమర్శలు చేసే ప్రతీ వ్యక్తినీ అరెస్టు చేసుకుంటూ పోతే.. ఎన్నికల ముందు ఎంతమందిని జైల్లో పెడతారు? అంటూ స్టాలిన్ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు మండిపడింది. సోషల్ మీడియాలో విమర్శలు చేసే ప్రతి ఒక్కరినీ జైలుకు పంపడం సరికాదని జస్టిస్‌లు అభయ్ ఎస్ ఓకా, ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యానించింది. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో తమిళనాడుకు చెందిన యూట్యూబర్ దురై మురుగన్‌ను 2021 అక్టోబరులో పోలీసులు అరెస్టు చేశారు. ఆ తర్వాత అతడికి బెయిల్ మంజూరైంది. అయితే న్యాయస్థానం ఇచ్చిన స్వేచ్ఛను దుర్వినియోగం చేశాడన్న కారణంతో 2022లో మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్ అతడి బెయిల్‌ను రద్దు చేసింది. దీంతో మురుగన్ సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. మధ్యంతర బెయిల్ లభించింది. అప్పటి నుంచి అతడు బయటే ఉంటున్నాడు.ఈ క్రమంలోనే రెగ్యులర్ బెయిల్ రద్దును సవాల్ చేస్తూ యూట్యూబర్ దురై మురుగన్ దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం తాజాగా విచారణ జరిపింది. ఈ సందర్భంగా తమిళనాడు ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేసింది.

ఎడిటర్ : [illegible]
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

పశువుల అంగడిలో
మౌలిక వసతులు కల్పించాలి

-సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్.
-సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కు వినతి.

తరంగాలు న్యూస్ తొర్రూరు
మహబూబాబాద్ జిల్లాలోని అతిపెద్ద రెండవ అంగడిగా పేరుగాంచిన తొర్రూరు డివిజన్ కేంద్రంలోని పశువుల సంతలో కనీస వసతులు లేక సంతకు వస్తున్న ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. మూగజీవాలకు సంతలో నీటి తొట్లు ఉన్న అవి నిరూపయగంగా ఉంటున్నాయని నీరు లేక మూగజీవాలు దప్పికతో అల్లాడిపోతున్నాయని... ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పాలకమండలి స్పందించి పశువుల సంతలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్సిపల్ పాలక మండలికి సంతలో పేరుకుపోయిన పలు సమస్యల గురించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బొల్లం అశోక్ మాట్లాడుతూ ఒక మహబూబాబాద్ జిల్లా నుండి కాకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాల నుండి అనేకమంది వ్యాపారులు రైతులు పశువులు గొర్రెలు మేకలు అమ్మకం కొనుగోలుకు అధిక సంఖ్యలో వస్తూ పోతూ ఉంటారని... ప్రతి మంగళవారం నిర్వహించే అంగడిలో పెద్ద మొత్తంలో మున్సిపాలిటీకి ఆదాయం వస్తున్నప్పటికీ కనీస మౌలిక వసతులైన త్రాగునీరు నీడ పరిశుభ్రత మూగజీవాలకు ఉన్న నీటి తొట్లలో నీరు తదితర వాటిని ఏర్పాటు చేయడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. అంతేకాకుండా చుట్టూ ప్రహరీ గోడ గేట్లు లేకపోవడం వల్ల రాత్రివేళ అసాంఘిక కార్యకలాపాలకు పశువుల సంత అడ్డాగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు పాలకవర్గం స్పందించి పశువుల సంతలో గేట్లు ఏర్పాటు చేయడమే కాకుండా కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. వినతి పత్రం తీసుకున్న మున్సిపల్ చైర్మన్ స్పందించి మాట్లాడుతూ సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి పాలక మండలి తో చర్చించి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఎం మండల నాయకులు మర్క సాంబయ్య, తిమ్మిడి రవి, స్వామి, దర్గయ్య తదితరులు ఉన్నారు.

సంపూర్ణ గ్రామ వికాసం మోడీ జీతోనే సాధ్యం

-బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం
మరోసారి మోడీ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వస్తే అన్ని గ్రామాలు సంపూర్ణంగా అభివృద్ధి చెందుతాయని ఖమ్మం భాజపా పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అన్నారు. వచ్చే ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపిస్తే ఖమ్మం నియోజకవర్గం రూపురేఖలు మారుస్తానని హామీ ఇచ్చారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా అయన సోమవారం నాడు మధిర నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి ఎర్రుపాలెం మండల కేంద్రంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రతి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ నిధులతోనే మురికి కాలువలు, సీసీ రోడ్లు, వీధిలైట్లు, శ్మశానవాటికలు నిర్మాణం చేసింది మోడీ ప్రభుత్వమే కానీ దాన్ని తమ ఘనతగా చెప్పుకున్నాయని అన్నారు. కేంద్రంలో మూడో సారి మోడీ ప్రభుత్వం రావాలంటే కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్ మాట్లాడుతూ- గత ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చేస్తామని మోసం చేశాయనీ, దానికి భిన్నంగా నరేంద్ర మోదీ చిత్తశుద్ధితో తమ కలను సాకారం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఈ ఎన్నికల్లో మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు మేము తాండ్ర వినోద్ రావు గెలుపు కొరకు అహర్నిశలు కృషి చేస్తామని వారు చెప్పారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మధిర నియోజకవర్గంలో వినోద్ రావు విస్తృతంగా పర్యటించారు. ముందుగా ఎర్రుపాలెం మండలం కేంద్రంలో ఉపాధి హామీ కూలీలను కలుసుకున్నారు. వారి సమస్యలు అడిగి తెలుసుకుని, వారికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఉపాధి హామీ పథకాలు అందుతున్నాయో లేదో వాకబు చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం అభ్యర్థిగా తనని గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వ పథకాలు త్వరగా చేరువయ్యేలా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా పార్టీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ-పేద ప్రజల కొరకు నరేంద్రమోదీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని, ఎన్ ఆర్ ఈ జీ సీ పథకం కింద రైతులు పండ్ల తోటలు పెట్టుకోవడానికి, మరియు పశువుల కొట్టాలు నిర్మించుకోవడానికి ఇలాంటి అనేక రకాలైన పథకాలు రైతుల కోసం అమలుచేశారని చెప్పారు. అనంతరం నియోజకవర్గం లోని జమలాపురం గ్రామంలో పురాతన దేవస్థానం అయిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వారిద్దరూ ప్రత్యేక పూజలు చేశారు. రేమిడిచర్ల గ్రామస్థులు వినోద్ రావు కి ఘన స్వాగతం పలికారు. ఇటీవల మరణించిన బూత్ అధ్యక్షుడు ఇత్తడి రమేష్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం వారు ధైర్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్ర చిట్టచివరి గ్రామమైన కొత్తపాలెం లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. సరిహద్దు గ్రామం కాబట్టి గత ప్రభుత్వాల ప్రజా ప్రతినిధులు పట్టించుకోలేదని స్థానికులు ఆవేదన వెలిబుచ్చారు. వారి ఇబ్బందులు సావధానంగా విన్న వినోద్ రావు మాట్లాడుతూ... తనని గెలిపిస్తే ఆ గ్రామాన్ని అభివృద్ధిలో ముందుచుతానని మాటిచ్చారు. అనంతరం మధిరలో జరిగిన సభలో కూడా వారు ప్రసంగించి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వర్ రావు, ,రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు నూతక్కి నర్సింహారావు, రాష్ట్ర ఎస్సి మోర్చా కార్యదర్శి పెరుమాళపల్లి విజయరాజు,జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు నాగేశ్వర్ రావు,జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివ రావూ,జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వర్ రావు,ఎస్సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వర్ రావు, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి పుప్పాల చంద్రమౌళి, పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్, రూరల్ అధ్యక్షులు గుండా చంద్రశేఖర్ రెడ్డి,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కరంగుల మురళి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి కాసిన నాగభూషణం, ఎర్రుపాలెం మండల దళిత మోర్చా అధ్యక్షులు గరికపాటి పురుషోత్తం ,కిసాన్ మోర్చా మండల కార్యదర్శి రావిరాల అచ్చరావు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ, ఎం ఆర్ పి ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి మాచర్ల క్రాంతి కుమార్, ఎం ఆర్ పి ఎస్ మధిర మండల అధ్యక్షులు కొండూరు రాజేష్, మనకి బాట్ జిల్లా కన్వీనర్ మారాశాకట్ల స్వర్ణకర్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు రాము గౌడ్, టీడీపీ సీనియర్ నాయకులు పారుపల్లి సురేష్ బాబు,ఈశ్వరయ్య, రామ్ మోహన్ రావు, రాజేష్, అశోక్, కన్నా రామకృష్ణ, పిట్ల గోపాల్ రావు, ప్రేమ్ కుమార్, లక్ష్మీ రెడ్డి కృష్ణా రెడ్డి , మానుకొండ కోటి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బిఅర్ఎస్ నుండి బీజేపీలోకి చేరికలు

తరంగాలు ప్రతినిధి/వరంగల్:
వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం శ్రీనగర్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచులు కోరిటాల సుబ్బారావు, గుమ్మడి ప్రసాద రావు, ఉప సర్పంచ్ గుమ్మడి విజయ్ భాస్కర్, గ్రేటర్ వరంగల్ 44 వ డివిజన్ బట్టుపల్లి గ్రామానికి చెందిన శేషాద్రి పోషన్న,రాజు వీరితో పాటు పలువురు బిఅర్ఎస్ పార్టీ నుండి బీజేపీ లోకి మాజి శాసనసభ్యులు మార్తినేనీ ధర్మారావు, వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ సమక్షంలో బీజేపీ పార్టీలో చేరడం జరిగింది.వీరికి అరూరి రమేష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ మోదీ నాయకత్వాన్ని బలపరుస్తు వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా నాకు మద్దతు తెలపడానికి ఇంత పెద్ద ఎత్తున బీజేపీ పార్టీలో చేరుతున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజానీకానికి సేవ చేసే అవకాశం దొరకడం అదృష్టంగా భావిస్తున్నానని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు అహర్నిశలు నా గెలుపు కోసం కృషి చేయాలని పార్టీ చేరిన ప్రతిఒక్కరిని అందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు.పార్టీలో చేరిన వారిలో...
గుమ్మడి శ్రీనివాస్ - గ్రామ శాఖ అద్యక్షులు బి అర్ ఎస్ పార్టీ,,వార్డు సభ్యులు వెంకట్ రావు, పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రసాద్, సీనియర్ నాయకులు ప్రభాకర్,రామారావు,స్వామీ, కేశవ రావు,మోహన్ రావు, శేషాద్రి లక్ష్మి నారాయణ, ప్రశాంత్ ,శివ,శ్రీను, పవన్,సిద్దు తదితరుల చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాక్స్ ఛైర్మన్ వనం రెడ్డి,మాజి మార్కెట్ డైరక్టర్ ఏకాంతం గౌడ్,నాయకులు రంగు కుమార్,రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వాసవి వనిత క్లబ్ కూసుమాంబ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి
మిర్యాలగూడ లోని బస్టాండ్ లో అమావాస్య సందర్భంగా మిర్యాలగూడ వాసవి వనిత క్లబ్ కుసుమాంబ క్లబ్బులు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులందరూ పాల్గొన్నారు అన్నప్రసాద దాతలు వీరవెల్లి స్రవంత్ ,స్రవంతి వీరవెల్లి సూర్యకుమారి ,రమేష్ బాబు దంపతులు తల్లం అరవింద్ ,స్నేహ ,,యష్ తల్లం పుష్పావతి అశోక్ దంపతులు. వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

అనుమానాపద స్థితిలో ఎలుగుబంటి మృతి



తరంగాలు / కామారెడ్డి
అనుమానాపద స్థితిలో ఎలుగుబంటి మృతి చెందినట్లుగా అటవీశాఖ అధికారులు వెల్లడించారు. వారి వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి జిల్లా, రామారెడ్డి మండలం , రెడ్డిపేట్ గ్రామ శివారులో దట్టమైన అడవిలో అనుమానపదస్థితిలో ఎలుగు బంటి మృతి చెందిందని అన్నారు. మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందని అన్నారు. విషయం అందుకున్న వెంటనే హుటాహుటిన ఫారెస్ట్ అధికారుల బృందాలు సంఘటన స్థలానికి చేరుకొని ఎలుగుబంటి మృతి చెందిన సంఘట నను పరిశీలించామని చెప్పారు. అనంతరం పశు వైద్యాధికారి రమేష్ ఆద్వర్యంలో ఎలుగుబంటిని పోస్ట్ మార్టం నిర్వహించి సంబంధిత ఎలుగుబంటి ఎముకలను ఫోరెన్సిక్ ల్యాబ్ కు తరలించిన . అనంతరం ఎలుగుబంటికి కలిగి ఉన్న వెంట్రుక లను ఖననం చేశామన్నారు. ఈ కార్యక్ర మంలో అటవీ శాఖ అధికారులు రెడ్డి పెట్ బీట్ ఆఫీసర్ శంకర్ ,శేఖర్ రెడ్డి., శ్రీకాంత్,రమనీల పాల్గొన్నారు

16వసారి రక్తదానం చేసిన పోలీస్ కానిస్టేబుల్ చిలువేరు మహేందర్ యాదవ్

MOTHER VOLUNTARY BLOOD CENTRE
BLOOD CENTRE

తరంగాలు ప్రతినిధి/వరంగల్
వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో , స్పెషల్ పార్టీలో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న తొర్రూరు గ్రామం,పాలకుర్తి మండలం , జనగామ జిల్లా కు చెందిన చిలువేరు కృష్ణమూర్తి - మల్లమ్మ దంపతుల ద్వితీయ పుత్రుడు రక్తదాత ఏ.ఆర్ 2009 బ్యాచ్ కి చెందిన వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ చిలువేరు మహేందర్ యాదవ్ అత్యవసర సమయంలో అత్యంత అరుదుగా దొరికే ఓ నెగిటివ్ రక్తదానం చేస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు .ఖమ్మం జిల్లాకు చెందిన మంగ - వెంకటేశ్వర్లు దంపతుల కుమార్తె ఐదు రోజుల పాప ఎం.జి.ఎం హాస్పిటల్ వరంగల్ లో చికిత్స పొందుతుంది. అత్యంత అరుదుగా దొరికే ఓ నెగటివ్ రక్తం దొరకక ఇబ్బంది పడుతున్నారు. వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , బ్లడ్ డోనర్ , బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) సహకారంతో మదర్ వాలంటరీ బ్లడ్ సెంటర్ వరంగల్ లో 16వ సారి రక్తదానం చేసిన చిలువేరు మహేందర్ యాదవ్ ను వరంగల్ పోలీస్ ఉన్నత అధికారులు , 2009 బ్యాచ్ మిత్రులు , స్పెషల్ పార్టీ చెందిన మిత్రులు రక్తదానం చేసిన మహేందర్ యాదవ్ ను అభినందించడం జరిగింది.

ఐఐటీ లో సీటు సాధించిన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు

తరంగాలు ప్రతినిధి/నూగూరు వెంకటాపురం:-
మండల పరిధిలోని బాలుర ఆశ్రమ పాఠశాల - లక్ష్మీనగరం నందు పదో తరగతి విద్యార్థులు ఇంటర్మీడియట్ లో ప్రవేశం కొరకు టీటీడబ్ల్యుఆర్ఈఐఎస్ సీఈఓ నందు ప్రవేశ పరీక్ష రాయగా మొదటి పేస్ -1 ఫలితాలు లో 17మందికి గాను,11 మంది విద్యార్థులు వివిధ ఎక్సలెన్స్ కళాశాల నందు సీటు పొందడం జరిగింది.

వీరిలో ఐఐటీ స్టడీ సర్కిల్ రాజేంద్రనగర్(హైదరాబాద్)నందు 03 విద్యార్థులు, ఖమ్మం సీఓఈ నందు 02 విద్యార్థులు, వరంగల్ సీఓఈ నందు 02 విద్యార్థులు, దమ్మపేట సీఓఈ నందు 02 విద్యార్థులు, మెదక్ సీఓఈ లో ఒక్కరు, నల్గొండ సీఓఈ నందు ఒక్కరు సాధించడం జరిగింది. బైపీసీ నందు -10, ఎంపీసీ -01 సాధించడం జరిగింది. పేస్-2లో కూడా ఇంకా కొంతమందికి వచ్చే అవకాశం ఉంది. ఈ విద్యార్థులను అభినందించడానికి అభినందన సభకు ఏటీడీఓ ములుగు దేశి రామ్ పాఠశాలకు విచ్చేసి వీరిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ సావిత్రి, డిప్యూటీ వార్డెన్ కె నాగరాజు తోపాటు గా ఉపాధ్యాయులు జి ఆనంద్ రావు, బి జుంకీలాల్, బి జాను, వి కుమారస్వామి, రమణారావు, రామ్మూర్తి,రామయ్య, బుల్లిబాబు,సత్యవతి (పిఈటి) విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

పాలకుర్తి లో బిఆర్ఎస్ ను ఖాళీ చేస్తాం

-ఎంతో మంది టచ్ లో ఉన్నారు...
- ఇక ఊరూరా చేరికల పండుగ..
- కాంగ్రెస్ కార్యకర్తలు పరేషాన్ కావద్దు...
- నిరాధార విమర్శలు, అవాస్తవ ఆరోపణలను తిప్పికొట్టండి...
- ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి...

తొర్రూరు మండల
కాంగ్రెస్ పార్టీ కా

తరంగాలు ప్రతినిధి/తొర్రూరు
తొర్రురు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, పట్టణ పార్టీ ముఖ్యనాయకులతో కలిసి రాబోయే పార్లమెంటే ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి, మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘంపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ డోర్ లు తెరుస్తాం.. పాలకుర్తి లో బిఆర్ఎస్ ను ఖాళీ చేస్తాం, ఎంతో మంది టచ్ లో ఉన్నారు.చేర్చుకునే టైం వచ్చింది, ఊరూరా చేరికలను నిర్వహిస్తాం, కాంగ్రెస్ కండువాలు కప్పే పండుగ చేస్తాం అని అన్నారు.పాతవాళ్ళు ఎవ్వరూ.. అనవసరంగా పరేషాన్ కాకండి మీరు పడిన కష్టం మాకు తెలుసు మీ.. వెంట మేముంటాము అని అన్నారు. నిరాధార విమర్శలను, అవాస్తవ ఆరోపణలను ఎక్కడికక్కడ తిప్పికొట్టండి సోషల్ మీడియాను విరివిగా వాడుకోండి అని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో పాలకుర్తి సత్తా చాటాలి అసెంబ్లీ ఎన్నికలకంటే ఎక్కువ మెజారిటీ అందించాలి. మీరంతా పార్టీకోసం కష్టపడ్డవారే అందరూ కలిసి కట్టుగా కష్టపడి ఎంపీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ విజయం సాధించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ మీతో కలిసి నడుస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది, ఝాన్సి రెడ్డి కుటుంబంతో 15 సంవత్సరాల అనుబంధం మాది. ఒక్కసారిగా పాలకుర్తిలో ప్రభంజనం సృష్టించారు. అందరి చూపు పాలకుర్తి నియోజకవర్గం పై తిప్పుకున్నారు.రాక్షస పాలన నుండి యశస్విని రెడ్డి మీ అందరికి విముక్తి కల్పించారు, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం అని పార్టీలో చేరాను అని తెలిపారు, మీ అందరికోసం పని చెయ్యడానికి కడియం కావ్య ముందుకు వచ్చింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు, పట్టణ, మండల పార్టీ సీనియర్ నాయకులు, వార్డు కౌన్సిలర్లు, ముఖ్యనాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం

-వరంగల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య...

కాంగ్రెస్ పార్టీ
వరంగల్ పార్లమెంట్ సన్నాహక సమావేశం

తరంగాలు ప్రతినిధి/భూపాలపల్లి
పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. సోమవారం భూపాలపల్లి నియోజకవర్గం శాయంపేట, గోరి కొత్తపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల సమావేశంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ తో కలిసి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలన ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కేవలం మూడు నెలల పాలనలోనే తెలంగాణ రాష్ట్రంలో నిరూపితమైందని తెలిపారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలవడం, రాహుల్ గాంధీ ప్రధాని అవడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతీ ఒక్క కార్యకర్త ఒక సైనికునిగా పని చేయాలనీ సూచించారు. 10ఏళ్ళు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణ రాష్ట్రానికి ఏం చేసిందో చెప్పాలని, మోదీని చూసి ఓటు వేయమని ప్రజలను కోరుతున్న బీజేపీ నాయకులు మోదీ తెలంగాణకు చేసిన మేలేంటో చెప్పాలని డిమాండ్ చేశారు. దేవుడి పేరు, మతం పేరు చెప్పుకుని పబ్బం గడుపుకోవడమే బీజేపీ వాళ్ల పని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాని, మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించాలని కోరారు. ఎంపీగా అవకాశం కల్పిస్తే వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గాని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శాయంపేట, గోరి కొత్తపల్లి మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి పరామర్శ

తరంగాలు ప్రతినిధి/పాలకుర్తి
మండలంలోని తిగారం గ్రామానికి చెందిన బైకాని శ్రీశైలం విద్యుత్ షాక్ తో మృతి చెందాడు .విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి వారి ఇంటికి వెళ్లి శ్రీశైలం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి శ్రీశైలం కుటుంబ సభ్యులకు త్వరగా న్యాయం జరిగేలా చూడలాని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, పిఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, బైకాని ఐలేష్, రాజేష్, గ్రామ శాఖ అధ్యక్షులు బెతి కుమారస్వామి, పార్టీ ముఖ్యనాయకులు, తదితరులు, ఉన్నారు.

తెలంగాణా రాష్ట్ర ప్రజలకు మంత్రి పొంగులేటి ఉగాది శుభాకాంక్షలు

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం
తెలుగువారి నూతన ఏడాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని.. ఉభయ జిల్లాలు, రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ క్రోధి నామ సంవత్సరానికి .. సంప్రదాయబద్ధంగా స్వాగతం పలుకుదామని పేర్కొన్నారు. షడ్రుచుల ఉగాది పచ్చడిలోని తీపి, చేదు మాదిరిగానే.. కష్టం, సుఖం అనేవి జీవితంలో సహజమని తెలిపారు. కొత్త తెలుగు సంవత్సరంలో అంతా శాంతంగా సాగాలని, ప్రజలందరికీ మంచి జరగాలని, అంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. పంచాంగ శ్రవణం, ప్రత్యేక పూజలతో అందరూ ఉగాదిని ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

మాయ మాటల కాంగ్రెస్ కూటమికి ‘ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి”

-బీజేపీ ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్...

స్టేషన్ ఘన్‌పూర్, చిల్పూర్, జఫర్‌గడ్ మండల
విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం

తరంగాలు-వరంగల్
ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మాయ మాటలతో ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని వరంగల్ బీజేపీ ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. సోమవారం వరంగల్ పార్లమెంట్ విజయానికి సిద్ధమయ్యేందుకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోనీ చిల్పుర్, ఘనపూర్,జాఫర్ ఘడ్, ధర్మసాగర్,చిల్పూరు మండలాల విసృత స్థాయి సమావేశంలో అరూరి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్ మాట్లాడుతూ మోడీ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ప్రపంచమే భారత్ వైపు చూసేలా చేస్తున్న ఘనత నరేంద్రమోడీది అన్నారు. శత్రుదేశాలకు కంటిమీద కునుకులేకుండా చేసిన వ్యక్తి నరేంద్ర మోడీ అని, మోడీ నేతృత్వంలోనే భారత్ నెం 1 గా ఎదుగుతుందన్నారు.దేశాన్ని లూటీ చేసిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు దేశం నుంచి తరిమికొట్టబోతున్నారని అన్నారు.ఒక్కో కార్యకర్త సైన్యంలా పనిచేయాలన్నారు. దేశం కోసం ధర్మం కోసం ప్రజల్ని చైతన్యవంతం చేయాలన్నారు.పదేళ్ల మోడీ పాలన ఫలాలను మారుమూల పల్లెలకూ చేరవేయాలన్నారు.ఎవరు ఈ దేశానికి ప్రధాని అయితే ఈ దేశం అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తారో వారికి ఓటు వేసి గెల్పించాలన్నారు. దేశం కోసం మోదీ పనిచేస్తున్నారు.మోదీ కోసం మనం పని చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.వరంగల్ ఎంపిగా నన్ను కూడా గెల్పించి ఢిల్లీ పంపల్సిందిగా ప్రజలను కోరారు . అనతరం నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన పలువురు వివిధ పార్టీల నుండి బీజేపీ పార్టీలో చేరగా వీరికి అరూరి రమేష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షులు దశమంత రెడ్డి,పార్లమెంట్ ప్రభారి మురళీధర్ గౌడ్,మాజి ఎమ్మెల్యే ధర్మారావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ రామరావు, పార్లమెంట్ కన్వీనర్ కుమారస్వామి,అసెంబ్లీ కన్వీనర్ అంజిరెడ్డి,అసెంబ్లీ ప్రాభారి మురలీధర్ రెడ్డి,సీనియర్ నాయకులు సుభాష్, విజయ రావు,మండలాల అద్యక్షులు,బూత్ అద్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణా రాష్ట్ర ప్రజలకు ఎంపి నామా ఉగాది శుభాకాంక్షలు

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:
తెలుగువారి నూతన ఏడాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని.. ఉభయ జిల్లాల, రాష్ట్ర ప్రజలకు ఎంపి నామా నాగేశవరరావు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ క్రోధి నామ సంవత్సరానికి .. సంప్రదాయబద్ధంగా స్వాగతం పలుకుదామని పేర్కొన్నారు. షడ్రుచుల ఉగాది పచ్చడిలోని తీపి, చేదు మాదిరిగానే.. కష్టం, సుఖం అనేవి జీవితంలో సహజమని తెలిపారు. కొత్త తెలుగు సంవత్సరంలో అంతా శాంతంగా సాగాలని, ప్రజలందరికీ మంచి జరగాలని, అంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. పంచాంగ శ్రవణం, ప్రత్యేక పూజలతో అందరూ ఉగాదిని ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

తెలుగు నూతన సంవత్సరాది శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాల మధ్య అన్ని వర్గాల ప్రజలు జరుపుకోవాలన్నారు. ఉగాది పచ్చడిలాగే మీ జీవితం షడ్రుచుల సంగమంగా మారాలని కోరుతూ తెలుగు వారి సంప్రదాయాలకు ప్రతిరూపమైన ఉగాది సందర్భంగా శ్రీ క్రోది న అంత శోభయమానంగ విరిజిల్లాలని ఆకాంక్షించారు.

డోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్

- ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్

తరంగాలు/ డోర్నకల్

తెలుగు నూతన సంవత్సరాదిశ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదిన సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సరానికి ఆనందోత్సాహాలతో సుఖ సంతోషాల మధ్య అన్ని వర్గాల ప్రజలు జరుపుకోవాలన్నారు. ఉగాది పచ్చడిలాగే మీ వితం షడ్రుచుల సంఘమంగా మారాలని కోరుతూ తెలుగువారి సంప్రదాయాలకు ప్రతిరూపమైన ఉగాది సందర్భంగా శ్రీ క్రొది న శోబయమానంగ విరిజిల్లాలని ఆకాంక్షించారు.

డోర్నకల్ పట్టణంలో జిల్లా కలెక్టర్ పర్యటన

తరంగాలు /డోర్నకల్

డోర్నకల్ పట్టణంలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సోమవారం పర్యటించారు. పట్టణ శివారులోనే టంకు తండా సమీపంలో ఏర్పాటు చేస్తున్న వెంచర్ ఏర్పాటుకు చేసుకున్న దరఖాస్తులపై విచారణ జరిపించారు. అడిషనల్ డేవిడ్, మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి, డి ఈ బద్రు నాయక్, హెల్త్ ఇన్స్పెక్టర్ అహ్మద్, ఎమ్మార్వో, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ జిల్లాలో దారుణం

-యువతిని హతమార్చిన యువకుడు

త ం ం గా లు - నాగర్‌కర్నూల్,

నాగర్‌కర్నూల్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. బిజినేపల్లి మండల పరిధిలోని వట్టెం గ్రామ శివారులో ఓ యువతిని మరో యువకుడు హత మార్చిన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కల్వకుంట తండాకు చెందిన చిట్టెమ్మ (28) తన భర్తతో గతంలో విడాకులు తీసుకుంది. అనంతరం బిజినేపల్లి గ్రామానికి చెందిన శివ అనే యువకుడితో గత కొంతకాలంగా వివాహేతర సంబంధంకొనసాగిస్తున్నట్లు తెలిసింది. ఇది ఇలా ఉండగా శివ చిట్టెమ్మకు పోన్ చేసి ఆదివారం రాత్రి వట్టెం గ్రామ శివారులోని పొలంలోకి రమ్మని చెప్పాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య జరిగిన ఘర్షణలో చి÷-టటెమ్మ మృతి చెందింది. అనంతరం ఆమె మృతదేహాన్ని పక్కనే ఉన్న పత్తి చేనులో కప్పి స్థానిక పోలీస్ స్టేషన్‌లో నిందితుడు లొంగిపోయాడు. విషయం తెలిసిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

త్రాగు నీటి సరఫరాలో లోపాలు లేకుండా చూడాలి

-సందీప్ కుమార్ సల్తానీయా

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

త్రాగునీటి సరఫరాలో నిర్వహణ లోపాలు లేకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల ప్రిన్సిపల్ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆర్డబ్ల్యుఎస్, ఇర్రిగేషన్, పంచాయతీ రాజ్ అధికారులతో త్రాగునీటి సరఫరాపై, ప్రిన్సిపల్ కార్యదర్శి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిట్ట చివరి ఆవాసం వరకు త్రాగునీరు అందేలా పటిష్ట కార్యాచరణ చేయాలన్నారు. పాలేరు వైరా, దుమ్ముగూడెం రిజర్వాయర్ లలో రాబోయే 3 నెలలకు సాయిపోనూ నీరు నిల్వ ఉందన్నారు. ప్రజలకు నీటిని సక్రమంగా సరఫరా చేస్తే, త్రాగునీటికై ఎటువంటి ఇబ్బందులు వుండవన్నారు. మోటార్లు అన్ని కండీషన్ లో ఉంచాలని, పైప్ లైన్ లలో ఎక్కడా లీకేజీలు లేకుండా చూడాలని ఆయన అన్నారు. ఏదేని కారణం చేత మిషన్ భగీరథ నీరు రాకపోతే, స్థానిక వనరులు ప్రత్యామ్నాయంగా సిద్ధంగా ఉంచాలన్నారు. బోర్ వేల్స్, హ్యాండ్ పంప్స్ అన్ని పనిచేయు స్థితిలో ఉండాలన్నారు. రిపేర్లు వస్తే, ఏమాత్రం ఆలస్యం చేయకూడదని, వెంట వెంటనే మరమ్మతులు చేయాలని ఆయన తెలిపారు. 3 నెలలు చాలా కీలక సమయమని, ఏమాత్రం అలసత్వం వద్దని ఆయన అన్నారు. సమస్య స్థానిక అధికారులకు ముందుగా తెలుస్తుందని, సమస్య పరిష్కారం వారిచేతిలోనే ఉంటుందని ఆయన తెలిపారు. త్రాగునీరు చాలా ప్రాధాన్యమని, డబ్బుకు ఎలాంటి ఇబ్బందులు లేవని ఆయన తెలిపారు. నిర్వహణ లోపాలతోనే సమస్యలు వస్తాయని, ప్రతి మనిషికి త్రాగునీరు అందాలని ఆయన అన్నారు. మండల, గ్రామ స్థాయి అధికారులు చాలా కీలకమని, గ్రామస్థాయి మౌళిక సదుపాయాలు మంచిగా ఉండాలని, అధికారులు రోజువారి పర్యవేక్షణ చేయాలని ఆయన తెలిపారు. క్షేత్ర సందర్శనలు చేయాలని, ఎక్కడ సమస్య వచ్చినా వెంటనే పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. పాలేరుకు నాగార్జున సాగర్ నుండి 2 టీఎంసీ ల నీరు వచ్చిందని, అధికారులు కలిసికట్టుగా పనిచేసి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, నాగార్జున సాగర్ నుండి నీటి విడుదలకు కృతజ్ఞతలు తెలిపారు. అంచనాల మేరకు నీరు అందినట్లు ఆయన అన్నారు. నిర్వహణ లో లోపాలు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని ఆయన అన్నారు. సూచనల ప్రకారం చర్యలు చేపడతామని, త్రాగునీటికై జిల్లా ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడతామని కలెక్టర్ అన్నారు. అంతకుముందు ప్రిన్సిపల్ కార్యదర్శి, జిల్లా కలెక్టర్ తో కలిసి వైరా రిజర్వాయర్ ఇంటెక్ వెల్ సందర్శించి, నీటి లభ్యతను పరిశీలించారు. రిజర్వాయర్ లో 1.164 టీఎంసీ ల నీరు అందుబాటులో ఉన్నట్లు వారు తెలిపారు. మిషన్ భగీరథ కు రోజూ 0.00313 టీఎంసీ ల నీరు అవసరం ఉండగా, రాబోయే రోజులకు త్రాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బంది ఉండదని అన్నారు. అనంతరం దానవాయిగూడెం చెక్ డ్యామ్ ను పరిశీలించారు. చెక్ డ్యామ్ వద్ద కావాల్సిన నీరు అందుబాటులో ఉందన్నారు. నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, జిల్లాలో త్రాగునీటి ఎద్దడి ఉండదని ఆయన తెలిపారు. ఈ సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, మిషన్ భగీరథ ఇఎన్సి జి. కృపాకర్ రెడ్డి, మిషన్ భగీరథ సిఇ కె. శ్రీనివాస్, ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, డిపిఓ హరికిషన్, జెడ్పి సిఇఓ వినోద్, మిషన్ భగీరథ, ఇర్రిగేషన్, మునిసిపల్ ఇంజనీర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి ప్రకటనలో జాప్యం

-మంత్రుల వారసులకు నో అంటున్న అధిష్టానం
-పార్టీకి నష్టం జరిగే అవకాశం ఎక్కువ
-ప్రచారంలో దూసుకుపోతున్న బిఆర్ఎస్ ,బిజెపి, అభ్యర్థులు

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మంలో కాంగ్రెస్ అభ్యర్థి జాప్యం వలన కాంగ్రెస్ పార్టీ ఖమ్మంలో దెబ్బతినే అవకాశం ఎక్కువ ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఖమ్మం కాంగ్రెస్ లోకసభ అభ్యర్థి ఎన్నికల్లో జాప్యం పార్టీకి నష్టం జరుగుతుందనే అభిప్రాయాలు బలంగా వినిపిస్తున్నాయి వచ్చేనెల 13 న ఎన్నిక జరగనుండగా రాష్ట్రంలోని 16 లోకసభ సీట్లకు అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ అధిష్టానం ఖమ్మం సీటుకు అభ్యర్థి ఎంపికలో వెనకడుగు వేస్తుంది ఇప్పటివరకు ఖమ్మం లోకృభ అభ్యర్థి ని కాంగ్రెస్ పార్టీ ఇంతవరకు ప్రకటించలేదు కారణం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు తమ కుటుంబ సభ్యులకే టికెట్ ఇవ్వాలని పట్టుబట్టడంతో అధిష్టానం పెద్దలు ఈ విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు మంత్రుల కుటుంబసభ్యులకు ఇచ్చి కొత్త పంచాయతీ కొని తెచ్చుకోవడం ఎందుకని అధిష్టానం భావనగా ఉందని సమాచారం దీంతో మంత్రుల కుటుంబ సభ్యులను ఎంపిక చేయకుండా వేరేవాళ్లకు అవకాశం ఇయ్యటం ద్వారా ఖమ్మం సీట్లు గెలవాలని కాంగ్రెస్ పార్టీ గట్టి పట్టుదలతో ఉంది అందుకు అనుగుణంగా వ్యూహాత్మక అడుగులు వేస్తుంది జిల్లాకు చెందిన మంత్రులు మాత్రం తమవారికి ఇవ్వాలని పార్టీ అధిష్టానం పెద్దలను కన్విన్స్ చేసే పనిలో నిమగ్నమైయ్యారు. కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న జాప్యం కారణంగా అభ్యర్థి ఎంపిక జరిగి ప్రజల్లోకి వెళ్లడం కొంత ఇబ్బందికరంగా ఉంటుందనే అభిప్రాయాలూ ఉన్నాయి ఇప్పటివరకు అభ్యర్థిని ఎంపిక చేయకపోవడం ఒక తప్పిదమైతే ఎవరికి ఇవ్వాలి అనే విషయంలో కూడా స్పష్టత లేకపోవడం పార్టీ గెలుపు అవకాశాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఖమ్మం లోకసభకు బీఆర్ యస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న నామ నాగేశ్వరరావు పాత కాపే అయినా ఏప్రిల్ నెల ప్రారంభం నుంచి నియోజకవర్గాలను చుట్టి వస్తున్నారు ఇక బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు బీఆర్ యస్ అభ్యర్థి కన్నా ముందే ప్రచారంలో ఉన్నారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్నామనే దీమాతోపాటు జిల్లాలోని ఖమ్మం పార్లమెంట్ పరిధిలో ముగ్గురు మంత్రులు ఉండటం తమకు అనుకూలంగా ఉంటుందనే అభిప్రాయంతో ఉంది అయితే గత లోకసభ ఎన్నికల్లో బీఆర్ యస్ అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లో జరిగిన ఎన్నికల్లో కారు పార్టీకి ఘోర పరాభవం జరిగిన విషయాన్నీ మర్చి పోవద్దని రాజకీయ పరిశీలకులు హెచ్చరిస్తున్నారు అదే సందర్భంలో జిల్లాకు ఎలాంటి సంబంధం లేని వ్యక్తులను కాంగ్రెస్ పార్టీ పోటీలో నిలిపితే బీఆర్ యస్ అభ్యర్థి నామ కు అడ్వాంటేజ్ అయ్యే అవకాశాలను తోసి పుచ్చలేమని అంటున్నారు పరిశీలకులు,నిన్నమొన్నటివరకు తమకే టికెట్ వస్తుందని బలంగా బల్లగుద్దిన నేతలు అధిష్టానం సంకేతాలతో డీలా పడ్డారు మంత్రి పొంగులేటి సోదరుడు ప్రసాద్ రెడ్డికి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందినికి మధ్య ఎవరికీ ఇవ్వాలనే దానిపై వార్ నడుస్తుందని ,మంత్రి తుమ్మల తనయుడు యుగంధర్ కూడా గట్టి ప్రయత్నాలు చేస్తున్నాడని ప్రచారం జరుగుతున్నా అధిష్టానం మాత్రం ఖమ్మం లోకసభకు అభ్యర్థి ఎంపికలో జాప్యం చేయడంపై కార్యకర్తలు సైతం నిరాశకు గురవుతున్నారు అధిష్టానం మంత్రుల కుటుంబసభ్యులకు నో టికెట్ అని అన్నదన్న వస్తున్న వార్తల నేపథ్యంలో ఖమ్మానికి చెందిన రాయల నాగేశ్వరరావు , వంకాయపాటి రాజేంద్ర ప్రసాద్ , మాజీ ఎమ్మెల్సీలు పోట్ల నాగేశ్వరరావు ,బాలసాని లక్ష్మీనారాయణ , మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయబాబు , మహమ్మద్ జావీద్ లు తాము మాత్రం తక్కువ అని అంటున్నారు వీరు గాక కాంగ్రెస్ రాష్ట్ర నేత జట్టి కుసుమ కుమార్ , నందమూరి సుహాషిణి పేర్లు కూడా చక్కర్లు కొడుతున్నాయి. సీనియర్ కాంగ్రెస్ నేత వి .హనుమంతరావు సైతం తమకు ఖమ్మం సీటు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కోరారు . ఎవరిని ఎంపిక చేసినప్పటికీ తొందరగా చేయకుండా మరింత ఆలస్యం చేస్తే మూల్యం చెల్లించుకోక తప్పదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కాంగ్రెస్ అధిష్టానం ఏమి చేస్తుందో చూద్దాం.

ఎన్నికల పర్వం దేశానికి గర్వం

తరంగాలు /నడికూడ:

నడికూడ మంలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, ఎన్నికల పర్వం దేశానికి గర్వం అని నినాదం కింద తెలంగాణలోని ప్రతి పాఠశాలలోని విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులకు ఓటరు సంకల్ప పత్రం అందజేసి రాష్ట్రంలో వంద శాతం ఓటింగ్ జరగాలని ఓటరు సంకల్ప పత్రాలను పంపడం జరిగింది. ఈ పత్రాలను విద్యార్థిని విద్యార్థులు తన తండ్రికి తల్లికి తమ బంగారు భవిష్యత్తుకు విధిగా అందరూ ఓటింగ్లో పాల్గొనాలని, కులం మతం ప్రాంతం భాష మరియు ఇతర ప్రలోభాలకు లొంగకుండా తప్పకుండా ఓటు వేయాలనే సంకల్పం చేయాలని తల్లిదండ్రులకు ఉత్తరం రాసినట్టుగా ఈ సంకల్ప పత్రాన్ని రూపొందించారు. ఈ కార్యక్రమము చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ కందికట్ల రమ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. తిరిగి తల్లిదండ్రులు సంకల్ప పత్రంపై సంతకం చేసి పాఠశాలలో సమర్పించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలందరూ నూరు శాతం ఓటింగ్లో పాల్గొనాలని, సంకల్ప పత్రాలను ప్రదర్శిస్తూ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్ నిగ్గుల శ్రీదేవి విద్యా వాలంటీర్లు పరిషవేని జ్యోతి, బాబురావు అమ్మ ఆదర్శ కమిటీ చైర్పర్సన్ కందికట్ల రమ, అంగన్వాడీ టీచర్ భీముడి లక్ష్మి, ఐఆర్పి రమేష్ మరియు విద్యార్థిని విద్యార్థులుపాల్గొన్నారు .

తరంగాలు జాతీయ దిన పత్రిక
RNI. TELTEL/2022/83463
Tharangalu Daily News Paper

కార్యకర్తలే దిశా నిర్దేశకులు

-వారి అండతోనే గెలుస్తా
-ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా
-నామ జీవితం తెరిచిన పుస్తకం:
ఎమ్మెల్సీ తాతా మధు

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

రఘునాథపాలెం మండలం చిమ్మపూడి లో నామ నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన బీఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తల ఎన్నికల సన్నాహక సమావేశంలో నామ నాగేశ్వరరావు , ఎమ్మెల్సీ తాతా మధు పాల్గొన్నారు. నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా. బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు కంకణ బద్ధులై అందరూ కలిసి మెలిసి పని చేసి, తన విజయానికి కృషి చేయాలని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. రఘునాథపాలెం మండలం చిమ్మపూడి లో నామ విజయాన్ని కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో నామ , ఎమ్మెల్సీ తాతా మధు తో కలిసి పాల్గొని మాట్లాడారు. తెలంగాణ గొంతుకై తెలంగాణ ప్రయోజనాలు సాధించేందుకు బీఆర్ ఎస్ ఎంపీ లు గెలిపించుకోవాల్సిన చారిత్రక అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ నుంచి బీజేపీ నుంచి గెలిచిన ఎంపీలు ఏనాడు జిల్లా గురించి గాని రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల గురించి మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. కేంద్రం నల్ల చట్టాలు తీసుకొచ్చి, మీటర్లు పెట్టాలని చూస్తే కొట్లాడి అడ్డుకున్నానని అన్నారు. తనను గెలిపించి పార్లమెంట్ కు పంపి కేసీఆర్ కు అండగా నిలవాలని నామ కోరారు .జిల్లాలో రూ. 8వేల కోట్ల విలువైన రాష్ట్ర రహదారుల ను జాతీయ రహదారులుగా మార్చాను. వీటిలో కొన్ని ఇప్పటికే పూర్తి కాగా మరికొన్ని పురోగతిలో ఉన్నాయని చెప్పారు. పార్లమెంట్ లో రాష్ట్ర ప్రయోజనాలు కోసం కొట్లాడే సత్తా ఒక్క బీఆర్ఎస్ ఎంపీ లకే సాధ్యమని అన్నారు. కష్టకాలంలో కేసీఆర్ కు అందరం. మద్దతుగా నిలుద్దామని అన్నారు. మీ అందరి కృషి వల్లనే గతంలో మంచి మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ కు పంపిస్తే ఉత్తమ పార్లమెంటేరియన్గా రాష్ట్రానికి పేరు తెచ్చానని అన్నారు. మళ్లీ ఇప్పుడు కూడా గెలిపిస్తే మరింత అభివృద్ధి ని సాధిస్తానని అన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ నామను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటే రాబోయే ఐదేళ్లు కార్యకర్తలకు, ప్రజలకు కొండంత అండగా ఉంటారని అన్నారు. నామ జీవితం తెరిచిన పుస్తకమని అన్నారు. నామ అజాత శత్రువు అన్నారు. అందరి వాడని, మంచి మెజార్టీతో గెలిపించుకోవడం ద్వారా కేసీఆర్ కు మద్దతుగా నిలవాలన్నారు .నామను గెలిపించుకుంటే గల్లీ నుంచి ఢిల్లీ దాకా అండగా ఉంటారని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో నామ నాగేశ్వరరావు గెలుపు మనందరి బాధ్యత అన్నారు. నామ అంటే పోరాట స్ఫూర్తి అన్నారు. ఎంపీ గా విభజన సమస్యలపైన, రాష్ట్రానికి రావసిన నిధులు, ప్రాజెక్టుల గురించి కోట్లాడి ఎన్నో సాధించారని అన్నారు. పార్టీ నాయకులు గుత్తా రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు తో పాటు రఘునాథపాలెం మండల అధ్యక్షులు వీరూ నాయక్, నాయకులు తాళ్లూరి జీవన్, కుర్రా భాస్కర్ రావు, మద్దినేని వెంకట రమణ , హరిప్రసాద్ , మెంటెమ్ రామారావు, వెంకటేశ్వర్లు, దొంతు సత్యనారాయణ, గౌరె శ్రీను, దేశిగాని నర్సయ్య, చెన్నబోయిన సైదులు,భద్రయ్య, కోటేశ్వరరావు, ముత్తయ్య, గంగిరెడ్డి విజయారెడ్డి,నామ సేవా సమితి నుంచి తాళ్లూరి హరీష్ తో పాటు చిమ్మపూడి, కోటపాడు, కోయచెలక, రేమిడిచెలక, పాపటపల్లి, జీకే బంజర తదితర గ్రామాల నాయకులు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలి

-మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..

తరంగాలు /పరకాల:

లోక్‌సభ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ సెగ్మెంట్ లో పార్టీ అభ్యర్థిని ఎవరిని సూచించిన గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కృషిచేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం హనుమకొండలోని వారి నివాసంలో సంగేమ్ మండలంలోని అన్ని గ్రామాల నాయకులు,కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ. లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా వరంగల్ సెగ్మెంట్లో పార్టీ ఎవరిని సూచించిన ఆ అభ్యర్థి గెలుపుకు ప్రతికార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలి. కార్యకర్తలు, నాయకులందరూ ఐక్యతతో కృషి చేసి కేంద్ర, రాష్ట్ర వైఫల్యాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన పనులు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి, ప్రాజెక్టులతో జరిగిన మేలు గురించి గడపగడపకూ వెళ్లి వివరించాలని సూచించారు. పార్టీకి నమ్మకద్రోహం చేసి పార్టీలు మారిన వారితో నష్టంలేదు. మళ్లి పార్టీలోకి వారు వస్తానన్న తీసుకునే ప్రసక్తేలేదు. నేను పార్టీ మారుతున్నానని కొంతమంది అసత్యపు ప్రచారాలు చేస్తున్నారు. అలాంటి ప్రచారాలను ఎవరు నమ్మొద్దు. పార్టీ మారేది లేదని స్పష్టం చేశారు. ఉద్యమ నాయకుడు, తెలంగాణరాష్ట్ర సాధకుడు మాజీ సీఎం కేసీఆర్ వెంటే ఉంటా. అధికారంలోకి వస్తే వందరోజుల్లో హామీలు అమలుచేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ. వంద రోజులు దాటినా హామీల అమలు ఎటుపాయె? లోక్‌సభ ఎన్నికల్లో ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతరు. కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ వచ్చినప్పటినుంచి ఇటు రైతులు, అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులొచ్చాయి. నేడు పదేండ్లు సీఎంగా కేసీఆర్ చేసిన కృషి అభినందించదగినదనే విషయాన్ని ఇప్పుడు ప్రజలు మాట్లాడుకుంటున్నారు. కాంగ్రెస్ కు ప్రజల్లో ఆదరణ తగ్గింది, వ్యతిరేకత మొదలైంది. లోక్ సభ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్. అభ్యర్థులను ప్రజలు భారీ మెజారిటతో గెలిపివ్వడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఈ సమావేశంలో జెడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి, మండల అధ్యక్షుడు పసునూరి సారంగపాణి, వైస్ ఎంపిపి బుక్క మల్లయ్య, నాయకులు పులుగు సాగర్ రెడ్డి, ధొనికేల మల్లయ్య, ఉండీల రాజు, బొంపెల్లి దిలీప్ రావు, షాబోతు శ్రీనివాస్, గుగులోతు వీరమ్మ, ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

నేటి నుంచి వసంత నవరాత్ర మహెూత్సవములు

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో మంగళవారం 09-04-2024 నుండి 17-04-2024 బుధవారం వరకు వసంత నవరాత్ర మహెూత్సవములు అత్యంత వైభవోపేతంగా జరుపబడుచున్నవి. వసంత ఋతువు శరదృతువులు జనులకు యముని దంష్ట్రల వంటివి.ఎల్ల ప్రాణులకు వసంత, శరదృతువులు రెండునూ రోగకారకములు.ఈ రెండు ఋతువుల ప్రభావం ప్రజలకు తీవ్రములైన రోగ బాధలు కలిగిస్తాయి.కనుక మేలు వెలుగు గోరు బుధులు ప్రయత్నించి చైత్రాశ్వయుజ మాసములందు భక్తీ, యుక్తులై నవరాత్ర వ్రతములాచరించి విధిగా చండికనర్చింపవలయునని దేవీ భాగవతము తృతీయ స్కందములోని 26వ అధ్యాయమున చెప్పబడినది.ఈ సందర్భముగా ప్రతి నిత్యము కల్పోక్త ప్రకారముగా ఈ వ్రతాన్ని ఆచరించడానికి ఏర్పాటు పూర్తిచేయబడ్డాయి.క్రోధి నామ సంవత్సర చైత్ర శు? ప్రతిపద్ (ఉగాది) తేది: 09-04-2024 మంగళవారం రోజున అమ్మవారికి ఉదయం గంఎఎ 4-00లకు పూర్ణాభిషేకం చేయడంతో నవరాత్ర వ్రతం ప్రారంభం కాబడుతుంది. చైత్ర శు? పాఢ్యమి నాటికి బ్రహ్మ తన సృష్టిని పూర్తి చేశాడు.ఈ రోజు బ్రహ్మను పూజించిన వారికి సంవత్సరం మొత్తం శుభప్రదంగా ఉంటుంది. బ్రహ్మకు ప్రత్యేకంగా దేవాలయాలుండవు.జగన్మాత భద్రకాళియే బ్రహ్మ స్వరూపమని శాస్త్రాలు చెబుతున్నాయి.కాబట్టి అమ్మవారిని ఆరాధించినచో బ్రహ్మను ఆరాధించినట్లే.నేటి సాయంత్రం గం? 6-00లకు పంచాంగ శ్రవణం జరుపబడుతుంది.అమ్మవారికి ఉదయం,సాయంకాలం ఈ నవరాత్రులలో జరుపబడు విశేష పూజలు పలు విధములైన మంగళహారతులు, భోగములు భక్తులను ఆనంద పరవశులను చేస్తుంది. రాత్రి గం? 08-00లకు జరుపబడే పూజను, హారతులను దర్శించుకోవడానికి పలు ప్రాంతాల నుండి ప్రజలు వస్తారు. నవరాత్రులలో ప్రతి నిత్యం దాతల సహకారంతో లక్ష పుష్పార్చన జరుపబడుతుంది. నేడు జరిగే ఉగాది పండుగలకు ప్రత్యేకమైన ఉగాది పచ్చడి తయారికీ సంప్రదాయానుసారం ఆలయానికి నూతన మృణ్మయ పాత్రులు (కొత్త కుండలు) తెలంగాణా కుమ్మరి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవునూరి రాంమూర్తి ప్రజాపతి, వరంగల్ జిల్లా అధ్యక్షులు రుద్రారపు కుమారస్వామి ప్రజాపతి,ఉర్సు కుల పెద్దలు ఆవునూరి నాగరాజు,వర్ధన్నపేట మండల అధ్యక్షులు బొద్దుపెల్లి శ్రీకాంత్ ప్రజాపతి,పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్ సముద్రాల రాజ్కోటి తదితరులు పాల్గొన్నారు.

నిప్పులు కురిపిస్తున్న సూరీడు

-భగభగ మండుతున్న ఎండలు
-ఉదయం 9 గంటలకే ఎండవేడి
-తెలుగురాష్ట్రాల్లో అల్లాడుతున్న జనం

తరంగాలు/హైదరాబాద్,

: సూరీడు నిప్పులు కురిపిస్తున్నట్టే ఉంది తెలుగురాష్ట్రాల్లో పరిస్థితి. భగభగ మండుతున్న ఎండలు మాడు మంటెక్కిస్తున్నాయి. ఉదయం 9 గంటలకే సూరీడు నిప్పులు చిమ్ముతుండటంతో జనం అల్లాడుతున్నారు. చాలాచోట్ల 40 డిగ్రీల టెంపరేచర్లు దాటిపోతున్నాయి. మరోవైపు వేడిగాలులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. బయటకు వెళ్లాలంటేనే జనం జంకుతున్నారు. ఉదయం ఎండ తీవ్రతతో వేర్వేరు పనులపై వెళ్లే వాళ్లంతా ఇబ్బంది పడుతున్నారు. మధ్యాహ్నం 12 గంటలు దాటితే ప్రధాన రహదారులు, కూడళ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. జాతీయ రహదారి సైతం వాహనాలు రాకపోకలు లేక ఖాళీగా కనిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉక్కపోతతో వృద్ధులు, చిన్నారులు అవస్థలు పడుతున్నారు. సాధారణంగా ఏప్రిల్‌లో 40 డిగ్రీలలోపే ఉష్ణోగ్రతలు నమోదవుతుంటాయి. కానీ ఇప్పుడు 40 డిగ్రీల టెంపరేచర్లు క్రాస్ అవుతున్నాయి. మే నెల అప్పుడే వచ్చేసిందా అన్నట్టుగా సూరీడు నిప్పులు చిమ్ముతున్నాడు. ఇప్పుడే ఎండ మంట ఇలా ఉంటే.. మేలో సిట్యువేషన్ ఏంటి? రోకలి బండలు పగలడం ఖాయమేనా అన్న అనుమానాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఎండే కదా అని అశ్రద్ధ చేస్తే వడదెబ్బ బారినపడటం ఖాయం. బయటకెళ్లే సమయంలో గొడుగు, టోపీ లాంటివి రక్షణగా తీసుకెళ్లాలి. వీలైనంత వరకు తెలుపు రంగు దుస్తులు ధరిస్తే ఎండ బారి నుంచి కాపాడుకోవచ్చు. వేడి నుంచి ఉపశమనం పొందేందుకు సమీపంలో ఉండే దుకాణాల దగ్గరకు వెళ్లి చల్లదనం ఎక్కువగా ఉండే శీతల పానీయం తాగేందుకు ప్రయత్నించకూడదు. ఎక్కువ చల్లదనం ఉండే పానీయం తాగే సమయంలో శరీర ఉష్ణోగ్రతలో తేడా వచ్చి ఇబ్బందికి గురయ్యే అవకాశం ఉంటుంది. మంచినీళ్లు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు లాంటివి వెంట తీసుకెళ్లడం మంచిదని సజెస్ట్ చేస్తున్నారు డాక్టర్లు.

తెలుగు ప్రజలకు శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

-అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగ ను పురస్కరించుకొని అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది ఆగమనంతో కాలం శిశిర రుతువును వీడి,వసంత రుతువులోకి ప్రవేశించినట్లుగానే, తెలంగాణ రాష్ట్రం నియంతృత్వ పాలన నుంచి సంక్షేమ పాలనలోకి అడుగిడిందని మంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి అడుగు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేస్తూ, సంక్షేమరాజ్యాన్ని స్థాపించే దిశగా సాగుతుందని అన్నారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని ఆస్వాదిస్తూ ప్రజలంతా ఉగాది పండుగకు స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు.రేపటి నుంచి ప్రారంభం కానున్న నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని,ప్రజలందరూ సకల సంపదలతో వర్ధిల్లాలని మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు.

జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా ప్రజలకు కలెక్టర్ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాలను ఇచ్చే సంవత్సరం శ్రీ క్రోధి నామ సంవత్సరమని,ప్రజలందరూ శుభాలతో ఏప్రిల్ 9 న ఉగాది పర్వదినాన్ని ఆనందోత్సవాలతో జరుపుకోవాలని,కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని ప్రజల కోరికలు నేరవేరాలని కలెక్టర్ ఆకాంక్షించారు. శ్రీ క్రోధి నామ సంవత్సరం ప్రారంభం కానున్న సందర్భంగా... సమృద్ధిగా వానలు కురిసి,రైతుల కుటుంబాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని అభిలషించారు.అలాగే కొత్త సంవత్సరంలో జిల్లా అన్ని రంగాల్లో మెరుగైన అభివృద్ధి సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.మన సంస్కృతి సంప్రదాయాలు చాటిచెప్పేలా ఉగాది పండుగను ఆనందంగా జరుపుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

యువకుడి దారుణ హత్య

-హత్యకు ప్రతీకారమంటూ ఇన్‌స్టాలో పోస్ట్

tarun roy47team 4h
Mohammad Aziz, Kavita Krishnam...
mr__wanted_078

తరంగాలు - హైదరాబాద్, : పాత కక్షల నేపథ్యంలో ఓ యువకుడిని దారుణంగా హత్య చేసిన ఘటన హైదరాబాద్‌లోని బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధి ప్రగతినగర్‌లో జరిగింది. ఎస్ఆర్ నగర్‌లోని దాసారం బస్తీకి చెందిన తేజస్ (21) అలియాస్ సిద్ధూ.. గత ఏడాది స్థానికంగా జరిగిన ఓ హత్య కేసులో ఏ3 నిందితుడిగా ఉన్నాడు. ఆ కేసులో జైలుకు వెళ్లి రెండు నెలల క్రితం విడుదలయ్యాడు. ప్రస్తుతం ప్రగతినగర్‌లోని అద్దె ఇంట్లో తన తల్లితో కలిసి నివాసముంటున్నాడు. ఆదివారం రాత్రి సిద్ధూ తల్లి ఊరు వెళ్లింది. దీంతో ఒంటరిగా ఉన్న తేజస్.. తన మిత్రులైన మహేశ్, శివప్ప, సమీర్‌తో కలిసి మద్యం తాగాడు. సోమవారం తెల్లవారు జామున 3.30 గంటల సమయంలో ప్రగతినగర్‌లోని బతుకమ్మ ఘాట్ ఎదురుగా నిలబడి ఉండగా.. గతంలో హత్యకు గురైన తరుణ్ స్నేహితులు సుమారు 20 మంది ద్విచక్రవాహనాలపై వచ్చి తేజస్‌ను కత్తులతో పొడిచి చంపారు. హత్య తర్వాత నిందితులు సెల్ఫీ వీడియో ద్వారా చిత్రీకరించి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. తరుణ్ హత్యకు ప్రతీకారంగా తమ పగ నెరవేర్చుకున్నామంటూ నిందితులు ఆ పోస్టులో పేర్కొనడం గమనార్హం. ఘటనాస్థలిని కూకట్‌పల్లి ఏసీపీ కె.శ్రీనివాసరావు, బాచుపల్లి సీఐ జె.ఉపేందర్‌యాదవ్ పరిశీలించారు. ఘటనకు బాధ్యులుగా భావిస్తున్న ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

జిల్లా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు

-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా

తరంగాలు //భద్రాద్రి ప్రతినిధి
తెలుగువారి పండుగలన్ని చాలా అద్భుతంగా ఉంటాయని, వాటిలో ఉగాది పండుగ ఎంతో గొప్ప పండుగని చెప్పారు. ఉగాది పండుగ రోజున తీపి, పులుపు, చేదు, వగరు, ఉప్పు, కారంతో తయారు చేసిన పచ్చడిని ప్రజలు ఎంతో ఇష్టంగా తింటారని చెప్పారు. ఉగాది పచ్చడిలాగే మనిషి జీవితంలో ఎదురయ్యే కష్టాలు, సుఖాలు, ఆనందాలు, బాధలన్నిటికీ పచ్చడి ప్రతీక అని చెప్పారు. ఉగాది పేరులోనే యుగ ఆది అనే అర్థం ఉందని, అనగా ఈ ఏడాది ప్రారంభమని చెప్పారు. తెలుగువారికి ఉగాది పండుగతోనే సంవత్సరం ప్రారంభం అవుతుందని, సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి, చెడులను, కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలనే సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుందని ఆమె చెప్పారు. ప్రజలు సుఖ, సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని, అభివృద్ధిలో మన జిల్లా రోల్ మోడల్ గా, ఆదర్శంగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు.

జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
హనుమకొండ జిల్లా ప్రజలకు కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.శ్రీ క్రోధి నామ సంవత్సరంలో జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు. తెలుగు వారి నూతన సంవత్సరం ప్రజలందరీ జీవితాల్లో ఆనందోత్సాహాలు నింపాలని మనసారా కోరుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఉగాది పండగను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అభిలషించారు.ప్రస్తుత శ్రీ క్రోధి నామ సంవత్సరంలో జిల్లా మరింత ప్రగతి సాధించాలని, అన్ని వర్గాల ప్రజలు సుఖః సంతోషాలు, ఆనందోత్సాహాలతో జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్

-రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దమళ్ళ సత్యం

తరంగాలు/ హైదరాబాద్ టౌన్ //
తెలుగు నూతన సంవత్సరాదిశ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ,విద్యార్థులకు, దమళ్ళ సత్యం శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సరానికి ఆనందోత్సాహాలతో సుఖ సంతోషాల మధ్య అన్ని వర్గాల ప్రజలు జరుపుకోవాలన్నారు. ఉగాది పచ్చడిలాగే మీ వితం షడ్రుచుల సంఘమంగా మారాలని కోరుతూ తెలుగువారి సంప్రదాయాలకు ప్రతిరూపమైన ఉగాది సందర్భంగా శ్రీ క్రొది న శోబయమానంగ విరిజిల్లాలని ఆకాంక్షించారు.

లోక్సభ ఎన్నికల సజావు నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

-జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ వి పి గౌతం

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం
లోకసభ ఎన్నికల సజావు నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఖమ్మం లోకసభ నియోజకవర్గ 7 సెగ్మెంట్ల సహాయ రిటర్నింగ్ అధికారులతో నామినేషన్ సహాయక కేంద్రాల ఏర్పాటు, పోస్టల్ బ్యాలెట్, ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, పోలింగ్ సిబ్బందికి రెండో విడత శిక్షణ, ఓటర్ నమోదు, ఇవిఎం స్ట్రాంగ్ రూంల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలకు సబంధించి ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల మేరకు అన్ని ముందస్తు చర్యల్లో వేగం పెంచాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో విఐపి ఓటర్లను మార్క్ చేయాలని, విఐపి ఓటర్ నమోదు జాబితాలో లేనిచో వెంటనే నమోదుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా 18 - 19 సంవత్సరాల వయస్సు కలవారు 4 శాతానికి తక్కువ ఉంటే, దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి నమోదులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నెల 18 నుండి నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, నామినేషన్ లకు సంబంధించి సామాగ్రి, ఎలక్షన్ కమిషన్ నుండి నామినేషన్ ప్రింటెడ్ పత్రాలు మంగళవారం రానున్నాయని, ఇట్టి బ్లాంక్ నామినేషన్ పత్రాలు అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసి, పోటీచేసే అభ్యర్థి, ప్రపోజర్ల ఓటుహక్కు ఉన్నది లేనిది చూడడం, నామినేషన్ పత్రాల పూరింపు, జతచేయు పత్రాలపై అవగాహన కల్పించడం చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్లు, ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, ఆబ్సెంటీ ఓటర్లు, 85 సంవత్సరాల వయస్సు దాటిన సీనియర్ సిటీజేన్లు, దివ్యా%శీ%గులు, ఎస్సెన్షియల్ సర్వీసెస్ లో పనిచేసే వారికి ఫారం 12, 12ఏ లు తీసుకోవాలన్నారు. ఎన్ఐసి పోర్టల్ నుండి ఎవరు, ఎక్కడ పనుచేయుచున్నది నివేదిక తీసుకొని, దాని ప్రకారం చర్యలు చేపట్టారు. గత ఎన్నికలో హోమ్ ఓటింగ్ సౌకర్యం కల్పించిన వారికి తిరిగి కల్పించాలన్నారు. మే 3 నుండి హోం ఓటింగ్ చేపట్టనున్నట్లు, దీనికి అన్ని చర్యలు చేపట్టాలన్నారు. సెగ్మెంట్లలో ఇవిఎంల భద్రపర్చుటకు స్ట్రాంగ్ రూంలు ఏర్పాటు చేయాలని, పోస్టల్ బ్యాలెట్లు భద్రపర్చడానికి మండల స్థాయిలో భద్రతతో కూడిన స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుచేయాలన్నారు. సువిధ అనుమతులు నిర్ణీత కాలవ్యవధిలోగా జారీచేయాలన్నారు. ఈ సమీక్ష లో శిక్షణ సహాయ కలెక్టర్ యువరాజ్, జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, కలెక్టరేట్ ఏవో అరుణ, పర్యవేక్షకులు మదన్ గోపాల్, సత్యనారాయణ, మీనన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ మీరే రావాలి

-మసీదుల్లో నామ ప్రచారానికి అనూహ్య స్పందన
-నామ ను ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్న ముస్లిం సోదరులు

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం
బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు సోమవారం రాత్రి ఖమ్మం ఖిల్లాలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ముస్లిం సోదరులు నుంచి అనూహ్యమైన స్పందన లభించింది . మసీదు లో ప్రార్దనలు కోసం వచ్చిన ముస్లిం సోదరులు ఆప్యాయంగా నామ ని ఆలింగనం చేసుకొని , సంతోషం తో పలకరించారు.ఈ ఎన్నికల్లో మీకే పూర్తిస్థాయిలో సహకరిస్తామని ఈ సందర్భంగా ముస్లిం సోదరులు నామ తో చెప్పారు .నామ మసీదు వద్దకు వెళ్లి ప్రతి ఒక్క ముస్లిం సోదరుడిని ఆలింగనం చేసుకొని వచ్చే ఎన్నికల్లో తనకు ఓటు వేసి మంచి మెజారిటీతో గెలిపించాలని అభ్యర్ధించారు .గత ఎన్నికల్లో పూర్తిస్థాయిలో తనను మంచి మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని, ఈసారి జరిగే ఎన్నికల్లో కూడా తనను మంచి మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని కోరారు .గతం లో మీరు ఇచ్చిన విజయంతో పార్లమెంటుకు పోయి ఖమ్మం జిల్లా ప్రజావాణి ని పార్లమెంటులో బలంగా వినిపించి, ఎంతో అభివృద్ధి ని సాధించడం జరిగిందని, ఈ ఎన్నికల్లో కూడా తనకు ఓటు వేయాలని కోరారు .దీనికి స్పందించిన ముస్లిం మైనార్టీ నాయకులు, ముస్లిం సోదరులు ఈసారి కూడా తప్పనిసరిగా మీ కే ఓటు వేసి గెలిపిస్తామని , మీరు ఫేమస్ లీడర్ అని, పార్లమెంట్లో మీరు ప్రజా సమస్యలపై మాట్లాడుతుండగా మేమందరం ఇక్కడ చూసి ఎంతో సంతోషించామని, మళ్లీ మీరే మాకు కావాలి అని ముస్లిం సోదరులు పేర్కొనడం విశేషం .ఈ సందర్భంగా నామ అక్కడే జరుగుతున్న ఇఫ్తార్ విందులో పాల్గొని, ప్రతి ఒక్క ముస్లిం సోదరుడికి స్వయంగా భోజనం వడ్డించి వారిని ఆప్యాయంగా పలకరించారు..ఈ కార్యక్రమంలో పార్టీ ముస్లిం మైనార్టీ సంఘం జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్ తౌశిఫ్ (బాబి) ,ఫిరోజ్ అప్సర్ ఇజహర్,ఫిరోజ్, షారుఖ్, నజామొద్దీన్, తదితరులు పాటు తాళ్లూరి జీవన్, నామ సేవా సమితి నుంచి రాజేష్ ,చీకటి రాంబాబు ,కృష్ణప్రసాద్ ,భార్గవ్ తదితరులు పాల్గొన్నారు. కాగా అంతకుముందు ఎంపీ నామా మార్కెట్ ఏరియా కార్మిక సంఘం నాయకులు నున్నా మాధవరావును స్వగృహానికి వెళ్లి కలిసి ఎన్నికల్లో సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా వారితో ప్రత్యేకించి సమావేశమై ఎన్నికల గురించి చర్చించడం జరిగింది .వచ్చే ఎన్నికల్లో వ్యాపార వర్గాల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తుందని వ్యాపార ప్రముఖులు ఈ సందర్భంగా నామ కు హామీ ఇచ్చారు .ఆ తర్వాత నగరంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ గోపీనాథ్ స్వగృహానికి వెళ్లి ఆయనతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు .ఈ ఎన్నికల్లో సహకరించాలని ఈ సందర్భంగా డాక్టర్ గోపీనాథ్ ను నామ కోరగా సానుకూలంగా స్పందించి పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని గోపీనాథ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం

-పెద్దపీట వేస్తుందని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య.

తరంగాలు / నడికూడ: హన్మకొండ లోని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన పరకాల నియోజకవర్గం నడికుడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో పని చేస్తోందని తెలిపారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమలను గాలికి వదిలి కేవలం మత విద్వేషాలు రెచ్చగొట్టి మరోసారి అధికారంలోకి రావాలని చూస్తున్నారని, అలాంటి మతత్వ పార్టీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర కార్యకర్తలకు మరింత బలాన్ని ఇచ్చిందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్నాం, రేపు కేంద్రంలో కూడా అధికారంలో ఉంటామని ధీమా వ్యక్తం చేశారు. దీనికోసం త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మనమందరం కలిసికట్టుగా పనిచేద్దామని కార్యకర్తలకు సూచించారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని, మీ ఇంటి ఆడబిడ్డగా నిండు మనసుతో ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నడికుడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్

తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి
బంగారు గడ్డ స్థానిక మున్సిపల్ నిధులతోని చేస్తున్న పనులను మరియు పెండింగ్ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ తిరు నారు భార్గవ్ జమైతే ఉల్మా ప్రెసిడెంట్ మౌలానా వలి ఉల్లా సహాబ్ ఈద్గా కమిటీ సభ్యులు కౌన్సిలర్ ఇలియాస్ ఖాన్ ఖాన్ కౌన్సిలర్ సలీం భాయ్ మోయిస్ భాయ్ వసీం భాయ్ పహిముద్దీన్ ఎక్స్ కౌన్సిలర్ జానీ భాయ్ పర్వేస్ సమీర్ కొంతమంది ముస్లిం పెద్దలు ఇట్టి పనులను పరిశీలించి హైమాస్ లైట్లు గ్రావెల్ పనులు త్వరగా కంప్లీట్ చేయాలని అధికారులను మున్సిపల్ అధికారులను చర్చించడం జరిగింది

యానిమల్ కోసం ఎంతో కష్టపడ్డా: రష్మిక

'యానిమల్'లో గీతాంజలి పాత్రలో తనదైన నటనతో అభిమానుల్ని మెప్పించింది రష్మిక. విమర్శలతో పాటు ప్రశంసలు అందుకున్న ఈ చిత్రంలో కర్వాచౌత్ పండగ సందర్భంలో వచ్చే సన్నివేశంలో డైలాగులు సరిగ్గా చెప్పలేదంటూ ఆమె విమర్శలు ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో ఆమెపై వస్తోన్న ట్రోల్స్ గురించి స్పందిస్తూ... 'యానిమల్'లో కొన్ని సన్నివేశాల్లో నా ముఖం, నటన, డైలాగ్ చెప్పే విధానం బాగాలేదని విమర్శిస్తున్నారు. అందులో కర్వాచౌత్ సన్నివేశం గురించి ఎక్కువ ట్రోల్స్ చేస్తున్నారు. కానీ.. ఆ సన్నివేశం ఈ సినిమాకే ప్రత్యేకం. ఒక్క సీన్‌లోనే ఎన్నోరకాల హావభావాల్ని పలికించాల్సి వచ్చింది. దానికోసం నేనెంత కష్టపడ్డానో నాకు మాత్రమే తెలుసు. అందులో నా నటన చూసి సెట్లో, థియేటర్లలో మంచి ప్రశంసలు వచ్చాయి. విచిత్రమేంటంటే.. 9 నిమిషాల సీన్‌లో 10 సెకన్ల డైలాగ్ బాగాలేదని నన్ను ట్రోల్స్ చేశారు. ఇలాంటి వాటిని నేను పట్టించుకోను. ఎలాంటి సన్నివేశాలకి ఏ విధంగా నటించాలో నాకు తెలుసు. అయినా ఎవరి అభిరుచి వాళ్లది. అందరికీ అన్నీ నచ్చాలని లేదు కదా' అంటూ చెప్పుకొచ్చింది రష్మిక. ప్రస్తుతం 'పుష్ప 2', 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రీకరణలో ఉందామె.

మంచు కన్నప్పలో ప్రభాస్ కీ రోల్

టాలీవుడ్ నటుడు మంచు విష్ణు హీరోగా వస్తున్న తాజా చిత్రం 'కన్నప్ప' . మోహన్ బాబు నిర్మాణంలో వస్తున్న ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అత్యంత భారీ బ్జడెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం రూపొందుతోంది. రీసెంట్‌గా మహాశివరాత్రి కానుకగా ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ కూడా వదిలారు మేకర్స్. ఈ ఫస్ట్ లుక్‌లో విష్ణు జలపాతం నుంచి ఎంట్రీ ఇస్తూ.. బాణంను ఎక్కుపెట్టినట్లు కనిపిస్తున్నాడు. ప్రస్తుతం ఈ పోస్టర్ వైరల్ అవుతుండగా.. తాజాగా మూవీకి సంబంధించి ఒక సాలిడ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ సినిమాలో ఇప్పటికే మోహన్‌లాల్, మోహన్‌బాబు, ప్రభాస్ వంటి అగ్ర తారలు భాగమవుతున్న విషయం తెలిసిందే. తాజాగా మరో అగ్రహీరో ఈ సినిమాలో నటించబోతున్నాడు. బాలీవుడ్ స్టార్ నటుడు అక్షయ్ కుమార్ ఈ సినిమాలో కీలక పాత్రలో నటించ నున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై మేకర్స్ నుంచి ప్రకటన రావాల్సి ఉంది. ఇటీవల న్యూజిలాండ్‌లో లాంగ్ షెడ్యూల్ పూర్తి చేసుకున్న చిత్ర బృందం ఇండియాకు తిరిగొచ్చింది. తాజా సమాచారం ప్రకారం ఏప్రిల్‌లో మొదలయ్యే తాజా షెడ్యూల్‌లో ప్రభాస్ జాయిన్ కాబోతున్నట్లు తెలిసింది.

ఆరోగ్యం కోసం ఐదు సూత్రాలు.. సమంత మార్నింగ్ రొటీన్ ఇదీ

స్టార్ హీరోయిన్ సమంత గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. అందం, అభినయంతో తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. దక్షిణాదిలో స్టార్ హీరోయిన్‌గా నిలిచింది. సౌత్‌లోనే కాదు నార్త్‌లోనూ సామ్‌కు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఇక సామ్.. గత కొన్ని రోజులుగా మయోసైటిస్ తో బాధపడుతున్న విషయం తెలిసిందే. దాన్నుంచి పూర్తిగా కోలుకునేందుకు సినిమాల నుంచి బ్రేక్ తీసుకుంది. ప్రస్తుతం తన ఆరోగ్యంపై పూర్తిగా దృష్టి పెట్టింది. అనారోగ్య సమస్యల గురించి అందరికీ అవగాహన కల్పించేందుకు ఒక పాడ్ కాస్ట్ కూడా ప్రారంభించింది. అందులో ఆరోగ్యంతోపాటు తన పర్సనల్ లైఫ్ విషయాలను కూడా షేర్ చేసుకుంటోంది. తాజాగా తన మార్నింగ్ రొటీన్ గురించి ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడించింది . ఆరోగ్యం కోసం తను ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటుందో వివరించింది. ఉదయం ఎన్ని గంటలకు మేలుకుంటోంది.. లేచాక ఏమేం చేస్తుందనే ప్రతి విషయాన్ని పాడ్ కాస్ట్ ద్వారా అభిమానులతో పంచుకుంది. 'నేను ఉదయం 5:30 గంటలకు మేల్కొంటాను. లేవగానే జర్నలింగ్ తో నా రోజును ప్రారంభిస్తాను. గ్రాటిట్యూడ్ జర్నల రాస్తాను. ఆ తర్వాత ఐదు నిమిషాల పాటు సూర్య కిరణాలను ఆస్వాదిస్తాను. ఆ తర్వాత బ్రీత్ ఎక్సర్‌సైజ్‌లు చేస్తాను. ఇందు కోసం నేను విమ్ హొూఫ్ మెథడ్ ఫాలో అవుతాను. నేను గత కొంతకాలంగా ఇషా క్రియా చేస్తున్నాను. 25 నిమిషాల పాటు మెడిటేషన్ చేస్తాను. అలాగే కొద్ది నెలలుగా టాపింగ్ చేయడం (తలపై చేతి వేళ్లతో మసాజ్‌లా చేయడం) ప్రారంభించాను. ఇలా చేయడం వల్ల మన ఎనర్జీ బ్యాలెన్స్ చేయడానికి సాయపడుతుంది. దీని వల్ల పెయిన్స్ నుంచి రిలీవ్ ఉంటుంది. సో.. జర్నలింగ్, సన్ సోక్, విమ్ హొూఫ్, మెడిటేషన్, ట్యాపింగ్. ఈ ఐదింటి వల్ల జీవితంలో గొప్ప మార్పులు జరుగుతాయి' అంటూ తన మార్నింగ్ రొటీన్ గురించి సామ్ వివరించింది

బీఫ్ తినను అన్న కంగనా రనౌత్..

బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ లోక్‌సభ ఎన్నికల వేళ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. తాను బీఫ్ కానీ రెడ్ మీట్ కానీ తినను అని నేను ఒక గర్వించే హిందువునని ఇలాంటి రూమర్స్ నా మీద వ్యాప్తి చేయకండి అంటూ కంగనా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. అయితే ఈ వ్యాఖ్యలపై కొందరూ నెటిజన్లు అమెకు సపోర్ట్ చేస్తుండగా.. మరికొందరూ ఆమెకు వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారు వివరాల్లోకెళితే.. తను వెడ్స్ మను సినిమా సమయంలో ఈ సినిమా బ్లాక్ బస్టర్ అయ్యినందుకు ఓ ఆంగ్ల పత్రికకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చింది కంగనా. ఈ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. నేను స్టీక్ (బీఫ్) తింటాను. కానీ మా ఫ్యామిలీలో అనుమతి ఉండేది కాదు. మా పేరెంట్స్‌కి నేను తినడం నచ్చేది కాదు. అయితే షూటింగ్ సమయాల్లో నేను బయటకు వెళ్లేటప్పుడు అమ్మ నా దగ్గర ప్రామీస్ తీసుకునేది. నువ్వు స్టీక్ (బీఫ్) తినకుడదు అని మనం హిందువులం అని చెప్పేది. అయితే నేను ఇంటినుంచి బయటికి వెళ్లిన అనంతరం నాకు అది మాత్రమే తినాలని. దాని రుచి ఎలా ఉంటుందో చూడాలని అనిపించేది. అందుకే ఒకసారి బీఫ్ ట్రై చేశాను. ఆ తర్వాత బాగా నచ్చడంతో తర్వాత రెగ్యూలర్‌గా తినడం స్టార్ట్ చేశాను అంటూ ఆ ఇంటర్వ్యూలో కంగనా పేర్కొంది. మరోవైపు కరోనా టైంలో కూడా బీఫ్ తినడం లేదా ఇతర మాంసం తినడం తప్పు కాదు. ఫుడ్ అనేది ఫుడ్‌లా చూడండి దానితో మతంను కలపకండి అంటూ పోస్ట్ పెట్టింది. అయితే ఈ రెండు వార్తలను ఇప్పుడు నెటిజన్లు బయటకు తీసి కంగనాని ట్రోల్ చేయడం మొదలుపెట్టారు. రాజకీయల కోసం ఇలాంటి కామెంట్లు సృష్టించి ఓట్లు రాబట్టుకోవడమే బీజేపీ ప్లాన్ అని కంగనా కూడా దానికోసమే ఇలా జనాలను రెచ్చగొడుతుందని కామెంట్స్ పెడుతున్నారు. ఇక లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా కంగనా రనౌత్ మండీ నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విషయం తెలిసిందే.

నిత్యామీనన్‌కు బర్త్‌డే విషెస్

మలయాళ బ్యూటీ నిత్యామీనన్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. తొలి సినిమా 'అలా మొదలైంది' తోనే తిరుగులేని పాపులారిటీ తెచ్చుకున్న ఈ భామ ఆ తర్వాత 'ఇష్క్', 'గుండెజారి గల్లంతయ్యిందే', 'మళ్లీ మళ్లీ ఇది రాని రోజు' ఇలా బ్యాక్ టు బ్యాక్ హిట్లతో అనతికాలంలోనే అగ్ర కథానాయికగా పేరు సంపాదించుకుంది. రీసెంట్‌గా 'భీమ్లానాయక్', 'తిరు' సినిమాలతో మళ్లీ తిరిగి హిట్ ట్రాక్‌లోకి వచ్చేసింది. నిత్యామీనన్ పుట్టినరోజు సందర్భంగా నిత్యాకు సోషల్ మీడియా వేదికగా ఆమె అభిమానులు, సినీ ప్రముఖులు బర్త్ డే విషెస్ తెలుపుతున్నారు.ఇదిలావుంటే నిత్యా పుట్టినరోజు సందర్భంగా తాను నటిస్తున్న కొత్త ప్రాజెక్ట్ నుంచి మేకర్స్ అప్‌డేట్ ఇచ్చారు. నిత్యామీనన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం డియర్‌ఎక్స్. ఈ సినిమా కోలీవుడ్ దర్శకురాలు కామిని దర్శకత్వం వహిస్తుండగా.. బాస్కె టైమ్ థియేటర్, పోస్టర్ మీడియా నెట్‌వర్క్ బ్యానర్‌లపై, ఆదిత్య అజయ్ సింగ్, రామ్కి సంయక్తంగా నిర్మిస్తున్నారు. ఈ మూవీ నుంచి నిత్యా పుట్టినరోజు సందర్భంగా ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఇక ఈ ఫస్ట్ లుక్‌లో పెళ్లి కూతురు గెటప్‌లో నిత్యా కనిపిస్తూ ఒకవైపు డ్రింక్.. మరోవైపు ఫోన్ పట్టుకుని ఉంది. కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రానున్నట్లు పోస్టర్ చూస్తే అర్థమవుతుంది. వినయ్ రాయ్, నవదీప్, ప్రతీక్ బబ్బర్, దీపక్ పరంబోల్ ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు.

జగపతిబాబు సీరియస్ లుక్



రవితేజ కథానాయకుడిగా హరీశ్ శంకర్ తెరకెక్కిస్తున్న చిత్రం 'మిస్టర్ బచ్చన్'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. జగపతిబాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆయన పాత్రకు సంబంధించిన ఫస్ట్‌లుక్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఇందులో జగపతిబాబు సీరియస్ లుక్‌లో ఆసక్తికరంగా కనిపించారు. ఈ చిత్రంలో ఆయన పాత్ర చాలా శక్తిమంతంగా ఉండనుందని చిత్రవర్గాలు తెలిపాయి. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోన్న ఈ సినిమా ఇప్పటికే ఎనభై శాతం చిత్రీకరణ పూర్తి చేసుకుంది. మిగిలిన పనుల్ని త్వరలోనే పూర్తి చేసి విడుదల తేదీ ప్రకటించనున్నారు. సంగీతం: మిక్కీ జె. మేయర్, ఛాయాగ్రహణం: అయనంక బోస్.